
16లో...

# ప్రతినెలా 17 వరకు యాస్పిరేషన్ ఇండికేటర్లు అప్‌లోడ్ చేయాలి

- వీడియో కాన్ఫరెన్స్‌లో నీతిఅయోగ్ మిషన్ డైరెక్టర్ రాకేష్‌రంజన్

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
ప్రభాత వార్త
బుధవారం 12, అక్టోబర్ 2022 16 పేజీలు

# కడుపు నింపని.. కష్టం




2లో..

**నిరక్షరాస్యులకు శాపంగా మారిన ఆన్‌లైన్ విధానం**

**ఆన్‌లైన్ చెల్లింపుల్లో అధికారుల చేతివాటం**

**బ్యాంకుల చుట్టూ కూలీల ప్రదక్షణలు**

**బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తున్న అధికారులు**

ఆళ్ళపల్లి, ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంతాలలో నివసించే కూలీలకు వ్యవసాయ పనులు లేని సమయంలో జీవనభృతిని కల్పించడం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకం లక్ష్యం ఆన్‌లైన్ సాక్షిగా నీరుగారిపోతోంది. సంవత్సరంలో వంద రోజుల పనిదినాలను కల్పించి తద్వారా వారి ఆర్థిక స్థితిగతులను మెరుగు పరచాలనే ఉద్దేశ్యంతో 2005వ సంవత్సరం ఆగష్టు 25వ తేదీన జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టగా ఈ పథకంలోనూ అక్రమార్కులు చేతివాటం ప్రదర్శిస్తుండడంతో కూలీలకు కన్నీళ్లే దిక్కవుతున్నాయి. జాబ్‌కార్డ్‌ను బ్యాంకు ఖాతాకు అనుసందానం చేయడంలో కొందరు అధికారుల నిర్లక్ష్యంతో గత ఆరు నెలల నుండి బ్యాంకు ఖాతాలో నగదు జమకాక ఇటు అధికారుల చుట్టూ.. అటు బ్యాంకుల చుట్టూ కాళ్ళు అరిగేలా తిరుగుతున్నారు కూలీలు.

# పకడ్బందీగా పోడు సర్వే



**నెల రోజుల్లో పూర్తి చేస్తాం**

**అటవీ ప్రాంతాల్లో 40వేల దరఖాస్తులు**

**బురద దారుల్లో పర్యటించిన కలెక్టర్**

**ద్విచక్ర వాహనం నడిపిన కలెక్టర్ గౌతమ్**

**పంగిడిలో ఆకస్మిక తనిఖీలు**



రఘునాథపాలెం అక్టోబర్ 11 ప్రభాతవార్త: కలెక్టర్ విపి గౌతమ్ మంగళవారం గిరిజన అటవీ ప్రాంతాల్లో ఆకస్మికంగా తనిఖీలు, పర్యటనలు నిర్వహించారు. ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు సైతం దారి తెన్ను సక్రమంగా లేని అటవీ భూముల్లో ఆయన స్వయంగా కలియ తిరిగారు. ప్రధానంగా పోడు భూముల సమస్య రగులుతున్న నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిశీలించ డానికి కలెక్టర్ సందర్శించారు. ఖమ్మం నియోజకవర్గంలోని ఏకైక మండలం రఘు నాథపాలెం, ఈ మండలంలోని



2వ పేజీలో...

# ఈజీ మనీ కోసం..

**బొమ్మ తుపాకితో బెదిరింపులు...!**


2లో...

**కాంగ్రెస్ నేత కొత్త పోకడ**

**బాధితుల ఫిర్యాదుకు కానరాని స్పందన**

**మాజీ కేంద్ర మంత్రి చెప్పారంటూ నమోదు కాని కేసు**

పినపాక నియోజకవర్గం, ప్రభాతవార్త, ఆక్టోబర్11

అచ్చు అసలైన తుపాకితో పోలిన బొమ్మ తుపాకితో ఓ కాంగ్రెస్ నేత కాంట్రాక్టర్లను, బడా వ్యాపార వేత్తలను బెదిరించిన ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సంచలనం రేపుతోంది. ఈజీ మనీ కోసం కొత్త అవతారం ఎత్తిన సదరు నేత విషయం బయటకు పొక్కడంతో అనారోగ్యం అంటూ ఆసుపత్రిలో చేరి సానుభూతికి ప్రయత్నించాడు. బొమ్మ తుపాకి బెదిరింపులకు బెంబేలెత్తిన బాధితులు పోలీసులను ఆశ్రయించ నప్పటికీ ఫలితం కానరాలేదు. జిల్లాలోని పినపాక నియోజకవర్గ నేతగా గత ఎన్నికల తరువాత తెరపైకి వచ్చిన వ్యక్తి డబ్బుకోసం అనేక బ్లాక్ దందాలు చేస్తున్నట్లుగా ఆరోపణలు ఉన్నాయి. పార్టీ అవసరాలు అంటూ ఫోన్ చేస్తున్న


2లో...

# మధ్యాహ్న కార్మికులకు మంచి కబురు

**వంట ఛార్జీల పెంపు- వేలాది మంది విద్యార్థులకు లబ్ది**

అశ్వారావుపేట టౌన్, ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనుఅభ్యసిస్తున్న విద్యార్థులకు మధ్యాహ్నభోజనాన్ని అందిస్తున్న ప్రభుత్వం తాజాగా వంటచార్జీలను పెంచుతూ ఆదేశాలు జారీ చేసింది. దీంతో నిత్యావసర వస్తువుల ధరల మంటలను భారంగా మోస్తున్న

# పరువుకోసం ప్రాణం తీసుకున్న యువకుడు



**అప్పు తీర్చాలని ఒత్తిడి చేసిన బ్యాంకు అధికారులు**

**అప్పుల ఒత్తిడి తట్టుకోలేకనే చనిపోతున్నట్లు సూసైడ్‌నోట్ పేర్కొన్న మృతుడు**

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

16లో...

# కడుపునింపని కష్టం

(మొదటి పేజీ తరువాయి..)

**-ఉపాధిలో ఉపవాసం**

ఇటీవల కాలంలో ప్రకృతి వైపరీత్యాల వలన, తీవ్రవర్షాభావం వలన, వరదల వలన ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో వాతావరణం పరిస్థితులు వ్యవసాయ పనులకు ప్రతికూలించడం వలన కూలీలకు పనిదొరకక పూర్తిగా మహాత్మగాంధీ జాతీయ ఉపాధి పథకం పనులపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. అయితే ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఈ ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై ప్రక్షాళన మొదలుపెట్టింది. ఇందులో భాగంగా ఉపాధి హామీ పథకం కూలీగా పనిచేస్తున్న జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరి జాబ్‌కార్డును, బ్యాంకు ఎకౌంట్‌కు అనుసంధానం చేస్తూ నేరుగా వారి కూలీ నగదును ఎకౌంట్‌లో జమ అయ్యేటట్లు అమలు చేస్తుంది. దీనితో ఈ పథకంలోని లూపోల్స్‌ను ఆసరాగా చేసుకుని చేతివాటం ప్రదర్శించే అధికారులు నిరక్షరాస్యులైన అనేకమంది జాబ్‌కార్డులను తమ అనుకూలమైన వారి బ్యాంకు ఖాతాలకు జమ చేసి వీరి కూలీ నగదు వారి ఖాతాలోనే పడేటట్లుగా అనుసందానం చేసినట్లు జిల్లా వ్యాప్తంగా అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాక మరికొంతమంది అధికారులు జాబ్‌కార్డ్‌ను బ్యాంకు ఖాతాకు అనుసందానం చేయడంలో నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తూప్పుడు డేటాను ఆన్‌లైన్ చేయడం వలన అనేకమంది ఉపాధి హామీ కూలీలకు గత ఆరు నెలల నుండి బ్యాంకు ఖాతాలో నగదు జమకాక ఇటు అదికారుల చుట్టూ .. అటు బ్యాంకుల చుట్టు కాళ్ళు అరిగేలా తిరుగుతున్నారు. దీనిపై స్పందించి సమస్యను పరిష్కరించాల్సిన అధికారులు తమకేం పట్టనట్లు ప్రవర్తిస్తున్నారని, మేము ఎవరికి చెప్పుకోవాలో తెలియడం లేదని, పూర్తి ఏజెన్సీ ప్రాంతమైన ఆళ్ళపల్లి మండలానికి సంబంధించిన అనేక మంది గిరిజన మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బయట కూలీ పనులు దొరకక ప్రభుత్వ పథకాన్ని నమ్ముకుని నెలల తరబడి పనులు చేసి ఆ నగదు రాక తినడానికి తిండి లేక తీవ్ర దుర్భరమైన జీవితం గడుపుతున్నామని, మా పరిస్థితులను పట్టించుకునే నాధుడే కరువయ్యారని ఉపాధి హామీ మా పాలిట ఉపవాస హామీగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**-బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తున్న అధికారులు**

ఆళ్లపల్లి మండలంలో ఉపాధి హామీ పథకం ద్వారా ఒక్కొక్క 3 నెలలు పని చేసినా ఇంతవరకు వాళ్ల చేతికి డబ్బులు రాకపోవడంతో ఆ డబ్బులు కోసం బ్యాంకులు చుట్టూ మినీ బ్యాంకుల చుట్టూ మండల అధికారుల చుట్టూ తిరగలేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో సుమారు 3 995 జాబ్ కార్డులకు 2550 కార్డులు ఉన్న కూలీలు మార్చి, ఏప్రిల్, మే నెలల్లో ఒక్కొక్క కూలి పది వారాలకు పనిచేసిన ఇంతవరకు ఎకౌంట్లో డబ్బులు జమ కాకపోవటంతో ఇంతవరకు ఆరు మాసాలు కావస్తున్న ఉపాధి హామీ పథకంలో పనిచేసిన జాబ్ కార్డు కూలీలు డబ్బులు పడకపోవడంతో కూలీలకు రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి ఆ కూలీలు అటు బ్యాంకుల చుట్టూ ఇటు మండలంలో అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. కానీ అధికారులు మా చేతులో ఏం లేదు మొత్తం ఆన్లైన్ ప్రకారమే నగదు జమ అవుతుందని, మేము చేసేది ఏమీ లేదంటూ చేతులెత్తేస్తున్నారు. ఇంకో విషయం ఏమిటంటే కేంద్ర ప్రభుత్వం పాత ఎకౌంట్లను రద్దుచేసి పాత పద్ధతిని మార్చి ఉపాధి హామీ పథకంలో పని చేసే కూలీలకు జాబ్ కార్డుకు అనుసంధానమైన ఎకౌంటును రద్దుచేసి వేరే కొత్త ఎకౌంటును ఏర్పాటు చేయడం వలన, అసలే పనిచేసిన పైసలు ఆన్‌లైన్‌లో పరిమితమైతే కూలీలు ఇచ్చిన ఎకౌంట్లు నెంబర్లు ఆన్లైన్‌లో కొన్ని తప్పు పడటంతో ఇచ్చిన ఎకౌంట్లో డబ్బులు పడకపోవటం వేరే ఎకౌంట్‌లో డబ్బులు పడటం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఉపాధి హామీ పథకంలో చేసినటువంటి కూలీలు కష్టపడి పని చేసినటువంటి వాళ్లకే కాకుండా పనిచేయునటువంటి వాళ్ళకు కూడా డబ్బులు వచ్చాయంటూ కూలీలు ఆరోపణలు చేస్తున్నారు. ఏది ఏమైనా రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి ఉన్నటువంటి ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ గిరిజనులు నిత్యం కూలీ పనులు చేసుకుంటేనే బతుకుదెరువు తప్ప వేరే మార్గం లేదు. ఇంతవరకు డబ్బులు రాకపోవడంతో ఎకౌంట్లో పడకపోవడంతో కష్టపడ్డ ఆదివాసీ గిరిజనులు మా ఎకౌంట్లో మా డబ్బులు వేయమని వేడుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధి హామీ పథకం ద్వారా పూర్తి స్థాయి జీవనభృతిని కల్పించడం కొరకు ఈ పథకం అమలులో అనేక దఫాలుగా అధికారులను బాధ్యులను చేస్తూ నేరుగా జాబ్‌కార్డులు ఉన్నా ప్రతి ఒక్కరికి పనినగదు చేరవేసేందుకు, సమస్యలు పరిష్కరించడానికి గ్రామీణ విజిలెన్స్ విభాగాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశించింది. కానీ ఎక్కడా ఆ దాఖలాలు కనపడడం లేదు. ఆ కమిటీ ద్వారా కూలీలకు అన్ని విధాలుగా సహకరిస్తూ వారు చేసిన పనికి తగ్గ ప్రతిఫలం పూర్తి స్థాయిలో చేయలేని విధంగా చర్యలు తీసుకోవాలి. కానీ ఉపాధి హామీకి సంబంధించిన అధికారులు నిర్లక్ష్య దోరణితో కూలీల పట్ల చిన్నచూపుతో ప్రవర్తిస్తూ వారికి రావాల్సిన రాయితీలు కల్పించడంలో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, వారి పనిదినాలను, పనికి సరిపడా నగదును కేటాయించడంలోను వ్యత్యాసాలు చూపిస్తున్నారని, అనేక చోట్ల ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లా స్థాయి అధికారులు ఈ సమస్యలపై స్పందించి తక్షణమే కూలీల బ్యాంకు ఖాతాలలోని నగదు జమ అయ్యే విదంగా చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

# ఈజీ మనీ కోసం..

(మొదటి పేజీ తరువాయి..)

తుపాకి కనిపించేలా ఫోజులు కొడుతూ బెదిరింపు ధోరణిలో డబ్బులు అడగుతున్న తీరు సర్వత్రా చర్చగా మారింది. తెలంగాణ రాష్ట్రంలో అధికార టీఆర్ఎస్‌ను గద్దె దింపాలని గట్టి ప్రయత్నాలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి క్షేత్ర స్థాయి నాయకత్వం ఈ తరహా పోకడలతో గండి కొడుతోంది. గత ఎన్నికల వరకు పార్టీలో ఉనికి కూడా లేని వ్యక్తులు కొత్తగా నేతలమంటూ తెరపైకి రావడంతో కాంగ్రెస్ రాజకీయం రాను రాను తీసికట్టుగా తయారైంది. తాజాగా పినపాక నేతగా చలామని అవుతూ పలు అసాంఘిక కార్యకలాపాలకు పాల సదరు నేత తీరా వ్యక్తిగతంగా కలిసిన బడా బాబుల టేబుళ్లపై బొమ్మ తుపాకి ఉంచి మాట్లాడడం ఎదురుగా నిల్చున్నప్పుడు పోలీసు మాదిరి ఏడుతున్న వ్యక్తి తన దందాలకు కాంగ్రెస్ పార్టీలను పెద్ద పెద్ద నాయకులు, ప్రజాప్రతినిధుల పేర్లను వాడుకున్నట్లు తెలిసింది. ఈ క్రమంలోనే తాజాగా పినపాక నియోజకవర్గంలో సంచలనం రేపిన బొమ్మ తుపాకి బెదిరింపుల ఫిర్యాదు ఘటన నుంచి బయటపడేందుకు సదరు నేత ఆడిన ఆరోగ్య నాటకం కూడా రక్తి కట్టకపోవడంతో కేసు నుంచి బయట పడేందుకు పడరాని పాట్లు పడ్డట్లు సమాచారం. జిల్లా స్థాయి పోలీసు బాసులకు ఓ మాజీ కేంద్ర మంత్రితో ఫోన్ చేయించిన స్పందన లేదని తెలిసింది. దీనితో అదే మాజీ కేంద్ర మంత్రి స్థానిక పోలీసు అధికారిపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి తెచ్చి కేసు లేకుండా సదరు బెదిరింపుల నేతను హెచ్చరికలతో వదిలేసినట్లు తెలియవచ్చింది. పోలీసు అధికారులతోపాటు సదరు మాజీ కేంద్ర మంత్రి కూడా కాంగ్రెస్ నేతను తీవ్ర స్థాయిలో మందలించినట్లు చెప్పుకుంటున్నారు. వామపక్ష తీవ్రవాద ప్రాంతంగా నిత్యం పోలీసు పహార ఉన్న పినపాక లాంటి ప్రాంతాల్లో ప్రయివేటు వ్యక్తులు కూడా ఈజీ మనీ కోసం ఇటువంటి గన్ కల్చర్‌తో డబ్బుకు తెగబడటం ఆశ్చర్యం కలిగిస్తోంది. సైబర్ నేరాలపై అవగాహన కోసం విస్తృత ప్రచారం నిర్వహిస్తున్న పోలీసు శాఖ బొమ్మ తుపాకి కేసులను తెరపైకి తీసుకురావడం చాల ముఖ్యమని పలువురు భావిస్తున్నారు.

# గ్రూప్-I పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**భూపాలపల్లి, అక్టోబర్ 11, ప్రభాతవార్త**



ఈనెల 16న నిర్వహించనున్న గ్రూప్-1 పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పరీక్షలు పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రా అన్నారు. గ్రూప్-1 పరీక్షల ఏర్పాట్లపై కలెక్టర్ చాంబర్‌లో మంగళవారం సంబందిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పరీక్షలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నియమనిభంధనల ప్రకారం నిర్వహించాలని, పరీక్షల విధులకు నియమించబడిన అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా విధులకు హాజరు కావాలని కోరారు. జిల్లాలో గ్రూప్-1 పరీక్షలకు 9 కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఈనెల 16న ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష నిర్వహించటం జరుగుతుందని అన్నారు. పరీక్షా కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదూపాయాలు కల్పించాలని, సిబ్బందికి ఫోటో గుర్తింపు కార్డులు అందజేయాలని, రూట్ అధికారులు 3 విభాలుగా విభజించి పరీక్షల నిర్వహణలో ఎటువంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్షా కేంద్రాలకు ఎట్టి పరిస్థితులలో మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరాదని, విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. ప్రతి సెంటర్ వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేయాలని, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర, అదనపు ఎస్పీ శ్రీనివాసులు, ఆర్డీఓ శ్రీనివాస్, డీఎస్పీ రాములు, ఏఓ మహేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పకడ్బందీగా పోడు సర్వే

(మొదటి పేజీ తరువాయి..)

మారుమూల గ్రామం పంగిడి కలదు. పూర్తిగా గిరిజనులు నివసిస్తున్న గ్రామంలో పోడు భూముల సమస్య పరిష్కార దిశగా ఆయన అడుగులు వేశారు. జిల్లా కేంద్రంలోకి ఆ గ్రామానికి చేరుకున్న కలెక్టర్‌కు గిరిజనులు స్వాగతం పలికారు. అక్కడి నుండి అటవీ భూముల పరిశీనకు బయలుదేరిన ఆయన రహదారి మార్గం సక్రమంగా లేకపోవడంతో తన వాహనం వెళ్లటానికి వీలు లేకుండా పోయింది. దీంతో అప్పటికప్పుడు ద్విచక్ర వాహనాన్ని తెప్పించుకొని కలెక్టర్ ఆ వాహనంపై అటవీ భూముల్లోని పొలం గెట్లపైన నడుపుకుంటూ వెళ్లారు. ఇదే క్రమంలో వాహనం ముందుకు కదలకపోవడంతో వెనుకనుంచి గిరిజనులు అనుసరించి ముందుకు నెట్టడానికి ఉపక్రమించిన తరుణంలో కలెక్టర్ కూడా వారిని అనుసరించి ఆప్యాయంగా పలకరించి తన వాహనాన్ని ముందుకు తీసుకువెళ్లారు. గుట్టల ప్రాంతంలో భూముల్లో సైతం అక్కడి నుండి వాహనం వెళ్లటానికి మరో మార్గం లేకపోవడంతో స్వయంగా కాలిబాట ఎంచుకున్నారు. కలెక్టర్ ద్విచక్ర వాహనం బురద దారుల్లో నడిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు పోడు భూముల సర్వే పక్కాగా, పకడ్బందీగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియ నెల రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా కొణిజర్ల, పెనుబల్లి, రఘునాథపాలెం, కారేపల్లి మండలాల్లో 40వేల ఎకరాలకు దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో ఈ సర్వే ప్రక్రియను ముమ్మరం చేసి నెల రోజుల నాటికి పూర్తి అవగాహన అనంతరం వారికి న్యాయం చేస్తామని వివరించారు. పోడు భూముల సర్వేలో గిరిజనులు ఎలాంటి వివాదాల జోలికి వెళ్లకుండా అటవీశాఖతో పాటు సర్వే జరుగుతున్న సమయంలో సమయస్ఫూర్తితో వ్యవహరించి పరిష్కరించుకోవాలని సూచించారు.ఎక్కడా కూడా తొందరపడి ఘర్షణలు, గొడవలకు దారి తీయకుండా సానుకూల వాతావరణంలో పోడు భూముల సర్వేలో సహకరించాలని ఆయన అక్కడికక్కడే కోరారు. రఘునాథపాలెం మండలం పంగిడి గ్రామ పోడు భూముల సర్వేను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఉదయం తనిఖీకి వెళ్లిన కలెక్టర్ వాహనం వెళ్లేందుకు మార్గం లేక మోటార్ సైకిల్ స్వయంగా నడుపుకుంటూ ప్రదేశానికి చేరుకున్నారు. భూక్యా ప్రసాద్ అనే రైతు పోడు చేస్తున్న భూమిని సర్వేని దగ్గరుండి కలెక్టర్ పరిశీలించారు. అధికారులకు సర్వే ప్రక్రియపై సూచనలు చేశారు. సర్వే ప్రక్రియ వేగవంతం చేయాలని, సర్వే తదుపరి నివేదిక గ్రామ సభకు సమర్పించాలని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. పోడు చేస్తున్న భూమిని కాకుండా కొత్తగా అటవీ భూమిని అక్రమణ చేయవద్దని ఆయన తెలిపారు. గ్రామ సర్పంచ్‌లు క్రొత్తగా అటవీ భూమిలో పోడు జరగకుండా చూడాలని, ఇట్టి దానిపై ఒకవేళ జరిగితే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆయన అన్నారు. జిల్లా వ్యాప్తంగా 94 గ్రామ పంచాయతీలకు సంబంధించి 132 అవాసాల్లో 42409.04 ఎకరాలకు గాను 18295 దరఖాస్తులపై క్షేత్ర విచారణ జరుగుతున్నట్లు ఆయన అన్నారు. ఈ నెలాఖరులోగా సర్వే ప్రక్రియ పూర్తికి చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ అధికారి విక్రమ్‌సింగ్, డిఎఫ్ఓ ప్రకాశరావు, ప్రత్యేక అధికారి కె. సత్యనారాయణ, ఎఫ్ఆర్‌వో రాధిక, ఎంపిడివో రామకృష్ణ, సర్పంచ్ బి.మంగిలాల్,ఎంపివో శ్రీనివాసరెడ్డి,డిఆర్‌వో లక్ష్మిపతి, బీట్ ఆఫీసర్‌లు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు,సిబ్బంది గిరిజన రైతులు తదితరులు ఉన్నారు.

# మధ్యాహ్న కార్మికులకు మంచి కబురు

(మొదటి పేజీ తరువాయి..)

కార్మికులకు కొంత ఉపశమనం లభించినట్లయింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 23 మండలాల్లో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో 60వేలకు మందికి పైగా విద్యార్థులు పాఠశాలలో ప్రతీనిత్యం మధ్యాహ్నభోజనాన్ని తీసుకుంటారు. వీరికి ఇప్పటివరకూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయ సహకారాలతో 60:40 వంతు నిధులతో 2001 నుండి ప్రతీ ఏడాది 10శాతం పెంచుతూ వస్తుండగా ఈ ఏడాది మాత్రం ఈ పెంపుదలను 9.6శాతానికి ఖరారు చేశారు. ప్రాథమిక స్థాయిలో 1 నుండి 5వ తరగతి వరకూ ఇప్పటివరకూ రూ.4.75లు చెల్లిస్తుండగా ఇకనుండి ఈ వంట చార్జీలు రూ.5.45పైసలు అదే విధంగా 6 నుండి 8వ తరగతి వరకూ రూ.7.45 పైసల నుండి రూ.8.17పైసలకు పెంపుదల చేశారు. పెరిగిన ఈ రేట్లు అక్టోబర్ 1 నుండి అమల్లోకి వస్తాయని విద్యాశాఖ అధికారులు అంటున్నారు. వాస్తవానికి ప్రతీ ఆర్థిక ఏడాది ఆరంభం నుండి పెంచిన రేట్లను అమలు పర్చాల్సి ఉండగా అక్టోబర్ నుండి ఈ పెంపుదల ఉంటుందని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో కార్మికుల్లో కొంత అసహనం నెలకొంది. వాస్తవానికి మధ్యాహ్నభోజన కార్మికుల వంట చార్జీలను కనీసం 20శాతం పెంపుదల చేయాలని పోరాడుతున్న కార్మిక సంఘాల నాయకులకు ఇది కొంత మింగుడు పడని అంశమైనా తప్పని పరిస్థితుల నేపధ్యంలో పెరిగిన ధరలను ఒప్పుకోక మానదు. ఇకపోతే 9.10 తరగతుల వంట ఖర్చులు మరియు కోడిగుడ్ల ఖర్చులు, రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాల్సి ఉన్న తరుణంలో కేంద్రం పెంచిన ధరలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా మధ్యాహ్న వంట రేట్లను పెంపుదల చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వం చేసే పెంపుదలలో అయినా కనీసం 20శాతం ఉండేలా చర్యలు తీసుకోవాలని మధ్యాహ్నభోజన కార్మికులు కోరుతున్నారు. ఏది ఏమైనప్పటికి జిల్లా వ్యాప్తంగా పెరిగిన ధరలతో వేలాది మంది విద్యార్థులకు లబ్దిచేకూరనుంది.

# రాజీవ్ గృహకల్ప భూముల పరిశీలన

**-ప్రభుత్వ భూమి వేలాన్ని అడ్డుకుంటాం -అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు-ప్రైవేట్ శక్తులకు అప్పగించవద్దు -బినామీలకు కట్టపెడితే సహించం -పోలేపల్లి రెవెన్యూ భూమిపై పోరాటం-ప్రజాపంథా జిల్లా కమిటీ**



ఖమ్మం రూరల్ ప్రభాతవార్త:
ప్రభుత్వ భూమి వేలాన్ని అడ్డుకొని తీరుతాం.. అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి.. ప్రైవేట్ శక్తులకు అప్పగించవద్దు.. బినామీలకు కట్టపెడితే సహించం పోలేపల్లిలో రెవెన్యూ భూమిపై పోరాటం చేయటానికి సిద్ధమని ప్రజాపంథా జిల్లా కమిటీ హెచ్చరించింది. ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి పంచాయతీ పరిధిలో రాజీవ్‌గృహ కల్ప ఏరియాలో ఏడెకరాల పైచిలుకు ఉన్న ప్రభుత్వ భూమిని ప్రభుత్వ ఆదేశాల మేరకు బహిరంగ వేలం నిర్వహిస్తామని ప్రకటించడాన్ని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, మండల కార్యదర్శి ఆవుల అశోక్, మలీదు నాగేశ్వరరావులు హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం పార్టీ ప్రతినిధి బృందం పేదలతో కలిసి పోలేపల్లిలో ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలించారు. చుట్టు ప్రక్కల ఉన్న పేదలతో చర్చించి ఈ సమస్యను సానుకూల వాతావరణంలో పేద ప్రజలకు చెందే విధంగా పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఈ భూమిని వేలం వేస్తామని ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కోట్లాది రూపాయల విలువచేసే ప్రభుత్వ భూమి కొద్ది మంది పెద్దలకు బినామీల పేరిట కట్టబెట్టడానికి కుట్ర జరుగుతుందని ఆరోపించారు. జిల్లా అధికార యంత్రాంగం తమ ప్రయత్నాలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. పోలేపల్లి గ్రామంలోని ప్రభుత్వ సర్వే ప్రకారం నిరుపేదలకు ఎటువంటి ఇండ్ల స్థలాలు, ఇండ్లు కూడా లేవని తెలిపారు. ఈ ప్రాంతంలో సుమారు 150 మంది నిరుపేదలు ఉన్నటువంటి సర్వే ఆధారంగా వారందరికి ఉచితంగా అట్టి ఇండ్ల స్థలాలను ఇవ్వాలని డిమాండ్‌చేశారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పేదలందరికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇస్తామని ప్రకటించిన పథకం అటకెక్కించారని విమర్శించారు. ఏనిమిది ఏండ్ల ప్రభుత్వ హయంలో ఇంటి స్థలాలు కాని, ఇండ్లు కాని నిర్మించిన పాపాన పోలేదని ఆరోపించారు. ప్రభుత్వ భూములు ప్రైవేట్ వ్యక్తులకు అప్పగిస్తే పేదలకు ఇంటి జాగా హక్కు ఎలా కల్పిస్తారని వారు ప్రశ్నించారు. పోలేపల్లి పంచాయతీలో విలువైన భూములు ఇప్పటికే భూమాఫియా చేతుల్లో మాయమవుతున్నాయన్నారు. రాజీవ్‌గృహకల్ప ప్రాంతంలో ఉన్న కాసింత భూమిని కూడా పేద ప్రజల అవసరాల కోసం ఇండ్ల స్థలాలు కేటాయించకుండా వేలం వేయటం శోచనీయమన్నారు. ఎట్టి పరిస్థితిలో ఈ రెవెన్యూ పరిధిలో ఉన్నటువంటి ప్రభుత్వ భూమిని వేలం వేస్తే అడ్డుకొని తీరుతామని ప్రకటించారు. తక్షణమే ప్రభుత్వ అధికారులు సపదించి పోలేపల్లి పరిధిలో ఉన్న భూమిని పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయంచాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆవుల మంగతాయి. జాన్సీ, చందు, గౌస్, సత్తార్‌మియా, శారద, జాస్మిన్ తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల గోడను ఢీకొట్టిన లారీ



సుజాతనగర్, అక్టోబర్ 11 - ప్రభాతవార్త:
అతివేగంగా వచ్చిన లారీ ధన్వంతరి కళాశాల గోడను ఢీ కొట్టిన సంఘటన సుజాతనగర్ మండల కేంద్రంలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి... ఖమ్మం వైపు నుంచి కొత్తగూడెం వైపుగా వేగంగా వస్తున్న లారీ డ్రైవర్ అజాగ్రత్తతో నిర్లక్ష్యంగా నడపటం వల్ల కళాశాల గోడను బలంగా ఢీ కొట్టడంతో అది పూర్తిగా ధ్వంసం అయింది. దీంతోపాటు పక్కనున్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు లారీ తగిలి కిందపడి పాడైపోయింది. అదృష్టవశాత్తు కరెంట్ సరఫరా లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. విషయం తెలుసుకున్న సుజాతనగర్ ఎస్సై పండగ తిరుపతిరావు తమ సిబ్బందితో చేరుకొని డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం లేకుండా చేశారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీలను పట్టుకున్న పోలీసులు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



మణుగూరు మండలం సాంబాయిగూడెం ఇసుక ర్యాంపు నుండి లారీలతో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని విశ్వసనీయ సమాచారం తెలుసుకున్న బూర్గంపహాడ్ ఎస్సై సంతోష్, అదనపు ఎస్సై రమణారెడ్డిలు మండల పరిధిలోని మణుగూరు క్రాసురోడ్డు వద్ద అక్రమంగా తరలిస్తున్న నాలుగు ఇసుక లారీలను పట్టుకుని స్టేషన్‌కు తరలించారు. అనంతరం లారీలను బూర్గంపహాడ్ తహసిల్దార్ భగవాన్‌రెడ్డికి అప్పగించారు. దీంతో తహసిల్దార్ లారీలకు భారీ జరిమానా విధించారు. ఈసందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ .. మండలంలో అక్రమ ఇసుక రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## నడికూడ మాజీ సర్పంచ్ పవన్ మృతి

నడికూడ,ప్రభాతవార్త:
నడికూడ గ్రామ మాజీ సర్పంచ్ తెరాస సీనియర్ నాయకుడు దుప్పటి పవన్ వయసు 43 ఆనారోగ్య కారణంగా మృతి చెందారు.గత కొన్ని రోజులుగా ఆయన లివర్ సమస్యతో భాదపడుతున్నాడు.హైదరాబాద్ గాందీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు.గతంలో గ్రామంలో సర్పంచ్‌గా భాద్యతలు చేపట్టారు.మార్కెట్ కమిటి డైరెక్టర్‌గా కూడా పని చేశారు.గ్రామంలో టీఆర్ఎస్ పార్టీలో ముఖ్య కార్యకర్తగా పని చేస్తున్నారు.ఆయన మృతి భాదాకరమని గ్రామ సర్పంచ్‌తో రవిందర్‌రావుతో పాటు గ్రామస్థులు టీఆర ఎస్ కార్యకర్తలు సంతాపం తెలుపుతున్నారు.ఆయనకు భార్య వరలక్ష్మి కొడుకు కూతురు ఉన్నారు.

## త్రాగుడుకు బానిసై వ్యక్తి మృతి

నెక్కొండ, అక్టోబర్ 11, ప్రభాతవార్త
త్రాగుడుకు బానిసైన వ్యక్తి తాగిన మత్తులో ఉరిపెట్టుకొని మృతిచెందిన సంఘటన నెక్కొండ మండలంలో చోటు చేసుకుంది. ముదిగొండ గ్రామానికి చెందిన వంగపడ్ల కుమారు తాగుడుకు బానిసై ఇంటిని పట్టించుకోకుండా ఉంటుండగా తన భార్య కోమల ఈ విధంగా త్రాగితే మన సంసారం ఎలా గడుస్తుంది. ఆడపిల్లల పెండ్లిళ్లు ఎలా చేస్తామని అని ప్రశ్నించగా మనస్థాపానికి లోనై ఇంట్లో ఎవరు లేని సమయంలో త్రాగిన మైకంలో చీరతో ఉరిపెట్టుకొని మృతిచెందాడు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు నెకొ ్కండ ఎస్ఐ సీమా పర్వీన్ తెలిపారు.

## అమీన్‌సాగర్‌లో స్వచ్ఛభారత్

చెన్నారావుపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త
కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛ భారత్‌లో భాగంగా నెహ్రూ యువ కేంద్రీయ వరంగల్ ఆధ్వర్యంలో అమీనాబాద్‌లోని అమీన్‌సాగర్ చెరువులో ప్లాస్టిక్ కవర్లు, సంచులు తీసివేయడం జరిగింది. ప్లాస్టిక్‌ను చట్టం ద్వారా నియంత్రించినప్పటికి, ఆచరణలో అది ప్రభావవంతంగా ఉంటుందా అనే సందేహం ఉంది. దీని వల్ల కలిగే పర్యావరణ సమస్యలను మనం సీరియస్‌గా తీసుకోకపోతే, పర్యావరణానికి కలిగే ముప్పు అంతా ఇంతా కాదు కావున వాళ్లు అమ్మిన మనం తీసుకోకుండా ప్లాస్టిక్ నివారించాలి. మనం జాగ్రత్త పడాలని, లేకపోతే పర్యావరణానికి భూగర్భ జలాలకు తీవ్రమైన ముప్పు ఉందని నెహ్రూ యువ కేంద్రీయ వాలంటరీ చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జాటోతు వినోద్‌నాయక్, వెంకన్న, జస్వంత్ విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## 45 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



ఇల్లందురూరల్,ప్రభాతవార్త:
మండలంలోని చెన్నంగులగడ్డ గ్రామంలోని ఆల్లం వెంకటేశ్వర్లు ఇంట్లో అక్రమంగ నిల్వ ఉంచిన 45 కి ్వంటాళ్ళ రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సివిల్ సప్లై డీటీ మహేష్ తెలిపారు.పక్కా సమాచారం నిమిత్తం తనిఖీ చేయగ వెంకటేశ్వర్లు ఇంట్లో అక్రమం నిల్వ ఉన్న రేషన్ బియ్యంను స్వాధీనం చేసుకోని సీజ్ చేసినట్లు తెలిపారు.ఈ మేరకు అయన మాట్లాడుతూ,అక్రమం ఎవరైన రేషన్ బియ్యాన్ని నిల్వ ఉంచిన్నట్లు తెలిస్తే తక్షణమే మాకు సమాచారం ఇవ్వాలన్నరు.కొన్ని ప్రాంతాల్లో రేషన్ దుకాణాల వద్దనే దళారులు కొనుగోలు చేస్తున ్నట్లు సమచారం ఉందని దీని పై సైతం నిఘా పెట్టినట్లు తెలిపారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి



బోనకల్, అక్టోబర్ 11, ప్రభాతవార్త :
బోనకల్లు రైల్వే బ్రిడ్జి కింద కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందగా నా అన్న వారు ఎవ్వరు లేకపోవడంతో బోనకల్లు ఎస్సై కవిత, పోలీసులు సహకారంతో సదరు గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని బోనకల్లు గ్రామస్తులు వైస్ ఎంపీపీ గుగులోత్ రమేష్‌నాయక్, అద్దంకి సంతోష్‌కుమార్, బాలు, నాగరాజు, ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ దొర్నాల రామకృష్ణ, జ్యోతి, ఆర్కే సుదర్శన్‌ల సహకారంతో మధిర ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీకి తరలించారు.

## మతి స్థిమితం లేని వ్యక్తిని కాపాడిన యువకులు



కల్లూరు,అక్టోబర్ 11, ప్రభాతవార్త
కల్లూరు పాత బస్టాండ్ పక్కన మధిర కాలువల్లో మతి స్థిమితం లేని వ్యక్తి మంగళవారం జారీపడగా ముగ్గురు వ్యక్తులు కాలువలోకి దూకి ఆ వ్యక్తిని కాపాడారు. అతని పేరు అని మునుగంటి బాబూరావు, తండ్రి : వెంకటేశ్వర్లు, భార్య పేరు కృష్ణవేణి అని, తనది ఏ. కొండూరు గ్రామం అని చెబుతున్నాడు. బంధువులు ఎవరైనా, స్నేహితులు గాని, తెలిసిన వారు ఎవరైనా వారి కుటుంబ సభ్యులకు తెలియజేయాలని అక్కడివారు కోరుతున్నారు.




## బాలికలకు స్వీయ రక్షణ మీద అవగాహన సదస్సు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:



ప్రపంచ బాలికల దినోత్సవ సందర్భంగా రోటరి క్లబ్ ఆధ్వర్యంలో కోమలా హై స్కూల్‌లో బాలికలకు స్వీయ రక్షణ మీద అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరాటే మాస్టర్ హర్షద్ ప్రదర్శన ద్వారా పిల్లలకు ఆపద సమయంలో తమను తాము ఎలా రక్షించు కోవాలో చూపించారు. రోటరి అధ్యక్షులు వసంతరావు, కార్యదర్శి రమేష్, జిల్లా బాధ్యుడు రవికుమార్, క్లబ్ ట్రైనర్ నాగేశ్వరరావు, పూర్వధ్యక్షులు, రఫీ, వీరయ్యలు, కరాటే సహాయకులు పవన్, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## 1 న సిఐటీయూ బహిరంగ సభ

చర్ల, ప్రభాతవార్త :



నవంబర్ 1వ తేదీన భద్రాచలంలో సీఐటీయూ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ, కార్మిక ప్రదర్శన జరుగుతుందని, ఈ సభకు ఆశావర్కర్లు తరలిరావాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే.బ్రహ్మాచారి పిలుపునిచ్చారు. సీఐటీయూ జిల్లా మూడవ సభలు నవంబర్ 1,2 తేదీలలో భద్రాచలం పట్టణంలో జరుగుతున్నాయని, ఈ మహాసభల సందర్భంగా 1వ తేదీన బహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. మంగళవారం చర్ల, సత్యనారాయణపురం గ్రామాలలో జరిగిన ఆశ వర్కర్ల సమావేశంలో బ్రహ్మాచారి మాట్లాడారు. ప్రస్తుతం ఆశావర్కర్లలు పడుతున్న సమస్యలపై చర్చించారు. జిల్లాలో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని, భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో ప్రసూతి విభాగంలో వైద్యులను నియమించాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా మహసభల్లో జిల్లాలోని కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి పోరాట కార్యక్రమాన్ని రూపొందిస్తారని తెలిపారు. ఈ సభకు జాతీయ నాయకులు హాజరవనున్నట్లు తెలియజేశారు. కావున మహాసభల విజయవంతానికి అన్ని రంగాల కార్మికులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఆశావర్కర్స్ యూనియన్ సీఐటీయూ నాయకులు ఉషారాణి, హైమావతి, కళ్యాణి, రాంబాబు, కాంతమ్మ, ఉమా, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీముత్యాలమ్మవారికి ప్రత్యేక పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం తరతరాలుగా వెలసి ఉన్న గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి మంగళవారం అమ్మవారికి ఇష్టమైన రోజైన మంగళవారం రోజున నూతన పట్టువస్త్రాలు, పూలమాలలతో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అలాగే మంగళవారం రోజున అమ్మవారిని నూతన పట్టువస్త్రాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దేవాలయం ఆవరణలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు చుక్క గణేష్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రామయ్య నిత్యకళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం



కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



## బాలికలపై దాడులు లేని సమాజాన్ని నిర్మించుకోవాలి

### -పర్ణశాల సర్పంచ్ తెల్లం వరలక్ష్మి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

సమాజంలో బాలికలపై దాడులు, అత్యాచారాలు లేని సమాజాన్ని నిర్మించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పర్ణశాల గ్రామపంచాయతీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మి అన్నారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా పర్ణశాల గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తెల్లం వరలక్ష్మీ పాల్గొని మాట్లాడుతూ .. బాలికలు వారి యొక్క సంరక్షణ ఆరోగ్యం, హక్కులు, విద్య తదితర అంశాలపై అవగాహన





కలిగి ఉండాలని తల్లిదండ్రులు, పెద్దలు చెప్పిన మాటలకు విలువనిచ్చి బాధ్యతగా మెలగాలని విద్యార్థులకు ఆమె తెలిపారు. బాలికలను ఉన్నత స్థాయిలో నిలబెట్టేది విద్య,ప్రవర్తనే మూలంగా నిలుస్తాయని ఆమె అవగాహన కల్పించారు. నేటి బాలికలే రేపటి అమ్మ అన్న సంగతి మరువకూడదని, బాలికలు, మహిళలపై ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చి కఠిన తరం చేసిన సమాజంలో బాలికలు, మహిళలపై దాడులు నిలువరించలేక పోతున్నాయని, బాలికలు, మహిళలపై దాడులు జరగకుండా కాపాడుకోవాలని ఆమె అన్నారు. బాలికలు పోషక విలువలు ఉన్న ఆహారాన్నే తీసుకుని తమ ఆరోగ్యాన్ని మెరుగు పరుచుకోవాలని, ఇంట్లో తల్లిదండ్రులు ఎంత ఉందో పాఠశాలలోని ఉపాధ్యాయులది కూడా బాధ్యతగా ఉండి పోషక విలువలు ఆహారాన్ని మధ్యాహ్న విలువలు ఆహారాన్ని అందించాలని తెలిపారు. బాలికలు మహిళల సంరక్షణలో సమాజంలో ముందుండి పోరాడే పోలీసు వ్యవస్థకు పౌరులకు, ఉపాధ్యాయులకు, ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్ని సమస్యలు, కష్టాలు వచ్చినా విద్యను ఆపకూడదని బాలికలకు ఆమె సూచించారు. పౌరులు తమ బాధ్యతను గుర్తించి

## విఆర్ఏల ముందస్తు అరెస్టులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



విఆర్ఏల సమస్యల పరిష్కారం కోసం గత 79 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా విఆర్ఏలు నిరవధిక సమ్మెను నిర్వహిస్తున్నారు. హైదరాబాద్‌లోని ట్యాంకు బండ్ వద్ద ప్రభుత్వ మొండివైఖరికి నిరసనగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ర్యాలీలు, బతుకమ్మలను మంగళవారం నిర్వహించాలని రాష్ట్ర నాయకత్వం పిలుపునిచ్చింది. దీంతో శాంతిభద్రతలకు భంగం వాటిల్లుతుందని గ్రహించిన పోలీసు శాఖ విఆర్ఏలను ముందస్తు అరెస్టులను చేపట్టింది. అందులో భాగంగా దుమ్ముగూడెం మండలంలోని విఆర్ఏ సంఘం నాయకులను ముందస్తుగా అరెస్టుగా చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా ఆధ్వర్యంలో శానిటరీ, నాప్కిన్స్ పంపిణీ

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



ఐటీసీ అనుబంధ రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా మంగళవారం యంపి. బంజార ప్రభుత్వ బాలికల పాఠశాలలో డాక్టర్ టి.విజయ్ కుమార్ మెడికల్ ఆఫీసర్ ఐటీసీ, డాక్టర్ స్పందన మెడికల్ ఆఫీసర్ పీహెచ్ బంజార, డాక్టర్ అమృత మెడికల్ ఆఫీసర్ ఐటీసీ పాల్గొని 8,9,10వ తరగతి గల బాలికలకు ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పించి బాలికలకు ఉచిత శానిటరీ నాప్కిన్స్ అందజేశారు. టి.యస్.భాస్కర్‌రావు, బంజార ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలను పుట్టనిద్దాం - చదవనిద్దాం - ఎదగనిద్దాం

### -న్యాయవాదుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

ఇంటర్నేషనల్ బాలికల దినోత్సవం సందర్భంగా జ్యుడిషల్ మేజిస్ట్రేట్ నీలిమ ఆదేశాల మేరకు న్యాయవాది సంధ్య అధ్యక్షతన వెనుకబడిన తరగతుల వసతి గృహంలో మంగళవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఆడపిల్లలను పుట్టనిద్దాం - చదవనిద్దాం - ఎదగనిద్దాం అనే అంశాలను వివరించారు. ఆడపిల్లలపై చులకన భావన చూపి వారికి, గర్భంలోని ఆడపిల్లని చిదిమేసే వారికి కఠినమైన శిక్ష ఉంటుందని న్యాయవాది అవులూరి సత్యనారాయణ, ఎం.వీ.రమణ, రాంబాబు, శివలు కొన్ని చట్టాలు వివరించారు. హస్టల్ వార్డెన్ అపర్ణ పాల్గొని పిల్లలకు చట్టాలు వివరణ చెప్పినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు పాల్గొన్నారు.

# సీపీఐ 24వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

*బోనకల్, అక్టోబర్ 11, ప్రభాతవార్త :*

ఈ నెల 14,15,16,17వ తేదీలలో విజయవాడలో జరుగు సీపీఐ 24వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి యంగల ఆనందరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బ్రాహ్మణపల్లి గ్రామంలో సీపీఐ బ్రాహ్మణపల్లి గ్రామ శాఖ కార్యదర్శి గుడిదె కృష్ణ అద్యక్షతన జరిగిన శాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.... 1971వ సంవత్సరంలో విజయవాడలో 11వ జాతీయ మహాసభలు జరిగాయని, మరళా 50సంవత్సరాల తర్వాత విజయవాడలో జరుగుతున్నాయని ఆయన తెలిపారు. తెలుగు రాష్ట్రాలలో జరుగుతున్నాయి. కనుక ఈ నెల



14వ తేదీన జరిగే భారీ బహిరంగ సభకు ప్రతి సీపీఐ సభ్యుడు కార్యకర్త కదలాలని ఆయన సూచించారు. ప్రస్తుతం దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉందని బీజేపీ వంటి పార్టీలు మతోన్మాదాన్ని పోషిస్తున్న ఈ తరుణంలో లౌకిక వాదాన్ని రక్షించాలంటే అది కేవలం కమ్యూనిస్టులతోనే సాధ్యమన్నారు. కమ్యూనిస్టులు లేని దేశం ఏ విధంగా ఉందో మనం చూస్తున్నామని కమ్యూనిస్టులు బలపడకపోతే సమాజం ఇంకా అగమ్య గోచరంగా మారే పరిస్థితి ఉందన్నారు. కనుక కమ్యూనిస్టు పార్టీలను బతికించుకోవాల్సిన అవసరం ప్రస్తుతం దేశ ప్రజలకు ఉందని ఆయన గుర్తు చేశారు. జాతీయ మహాసభలకు భారీగా కార్యకర్తలు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు పారుపల్లి రాఘవులు, మండల నాయకులు పారుపల్లి నర్సింహారావు, వంగాల నర్సింహా, బ్రాహ్మణపల్లి ఉప సర్పంచ్ పారుపల్లి కరుణ, గ్రామ నాయకులు ఏలూరి రమేష్, చావా గోపి తదితరులు పాల్గొన్నారు.




## ఎండీవోకి సీపీఎం నాయకుల వినతి

*బోనకల్, అక్టోబర్ 11, ప్రభాతవార్త :*



ఎండీవోకి సీపీఎం పార్టీ గ్రామ శాఖ ఆద్వర్యంలో వినతిపత్రం మంగళవారం సమర్పించారు. బోనకల్ నుండి ఖమ్మం వెళ్ళే బస్సులు ఖమ్మం రోడ్డుపై ఆపుటవలన ఒకవైపు ఆర్టీసీ బస్సు మరోవైపు ఎస్బిఐ బ్యాంక్ వచ్చేఖాతాదారుల వాహనాలు నిలుపుట వలన అక్కడ ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, అలాగే జగ్గయ్యపేట వెళ్ళే రోడ్డులో జగ్గయ్యపేట బస్సు రోడ్డుపై ఆపుటవలన అక్కడ కూడా ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురై ప్రయాణీకులు అవస్థలు ఎదుర్కొంటున్నారు. దీనిని నివారించుటకు కలెక్టర్ చొరవతో ఆర్వోబి క్రింద ఆర్టీసీ బస్సులు ఆగుటకు ఒక కానా కేటాయించారు. కానీ ఆ కానాలో బస్సులు ఆపకుండా పాత పద్దతిలోనే రోడ్డుపై ఆపుతున్నారు. అధికారులు చొరవ తీసుకుని బస్సులకు కేటాయించిన కానాలో ఆర్టీసి బస్సులు ఆపే ఏర్పాట్లు చేయాలని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. అనంతరం ఒక కాపీని బోనకల్ సర్పంచ్ భూక్యా సైదానాయక్‌కి, మరో కాపీని బోనకల్ పంచాయితీ కార్యదర్శి కిరన్‌కి సమర్పించారు. ఈ కార్యక్రమంలో బోనకల్ సీపీఎం పార్టీ కార్యదర్శి తెల్లాకుల శ్రీనివాస్, సీపీఎం పార్టీ నాయకులు చెన్నా లక్ష్యాద్రి, గద్దె రామారావు, 12వ వార్డు మెంబర్ ఉప్పర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ రంగానికి, వామపక్షానికి ఉద్యమ వీరుడు నారాయణ

## తమ్మినేని వీరభద్రం

*బోనకల్, అక్టోబర్ 11, ప్రభాతవార్త :*

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఉపాధ్యాయ, వామపక్ష ఉద్యమాలకు ఉద్యమ వీరుడుగా నాగటి నారాయణ నిలిచిపోయాడని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మంగళవారం కొనియాడారు. పెద్దబీరవల్లి నరగామంలో టీఎస్ యుటీఎఫ్ జిల్లాఅ అద్యక్షులు గోదా వెంకట నాగమల్లేశ్వరరావు అద్యక్షతన యుటీఎఫ్ పూర్వ రాష్ట్ర అద్యక్ష ప్రధాన కార్యదర్శి నాగటి నారాయణ సంతాప సభ నిర్వహించారు. తమ్మినేని మాట్లాడుతూ.... అమరవీరుల త్యాగాలు, వారి పోరాటాలు మనందరికి ఆదర్శమన్నారు. నారాయణ చిన్నప్పటి నుంచి అభ్యుదయ భావాలతో పెరిగి రాష్ట్రానికే నాయకుడిగా ఎదిగాడన్నారు. ఖమ్మం పూర్వ యుటీఎఫ్ ఉద్యమంలో ఎనలేని ప్రధాన పాత్ర పోషించాడని కొనియాడారు. తాను నారాయణ అనేక ఏళ్ళుగా కలిసి పని చేశామన్నారు. ఆయన చర్చల్లో



పాల్గొనే సమయంలో నిర్మోహమాటంగా మాట్లాడేవారిన, ఖచ్చితత్వం ఆయనలో కనపడేదన్నారు. క్రమ శిక్షణకు మారుపేరుగా నారాయణ నిలిచాడ న్నారు. ఆయన ఆశయ సాధన కోసం మనమం దరం కృషి చేయటమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. నారాయణ అకాల మరణం ఉపాధ్యాయ రంగానికి ఎంతో తీరని లోటన్నారు. సభలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, యుటీఎఫ్ రాష్ట్ర ఉపాద్యక్షురాలు కె దుర్గభవాని, ఏపి యుటీఎఫ్ రాష్ట్ర అద్యక్షుడు కొమ్మూరి శ్రీనివాసరావు, నవ తెలంగాణ జనరల్ మేనేజర్ మన్నెపల్లి సుబ్బారావు, టీఎస్ యుటీఎఫ్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు, ఏపీ యుటీఎఫ్ రాష్ట్ర



కార్యదర్శి ఎస్పీ మనోహర్‌కుమార్, ఏలూరు జిల్లా కార్యదర్శి ఏకేవి రామభద్రం, ఆల్ పెన్షనర్లు ఖమ్మం జిల్లా అద్యక్షులు గోపిచంద్, ప్రైవేట్ లెక్చరర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పివెట్టి సురేష్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వల్లంకొండ వెంకటరామయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు మాట్లాడారు. ఈ సభలో సీపీఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, మండల విద్యాశాఖ అధికారి మలినీడు ఇందిరా జ్యోతి, ఎంపీపీ కంకణాల సౌభాగ్యం, సర్పంచ్ ఆళ్ళ పుల్లమ్మ, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు మల్లంపాటి వీరభద్రం, సీపీఎం జిల్లా కార్యదర్శి వరనగ సభునయలు భూక్యా తదితరులు

## ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



*మధిర, అక్టోబర్ 11, ప్రభాతవార్త :*

ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపట్టాలని ఎస్‌డబ్ల్యుఎఫ్ ఉప ప్రధాన కార్యదర్శి జి లింగమూరినత డిమాండ్ చేశారు. మంగళవారం జరిగిన మధిర డిపో మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులుకు చేయాల్సిన 2వేతన ఒప్పందాలు, రావాల్సిన డీఎలు, వెంటనే ఇవ్వాలని, కార్మికులపై పెరిగిన పని భారాన్ని తగ్గించాలని ఎస్‌డబ్ల్యుఫ్ ఉప ప్రధాన కార్యదర్శి జి లింగమూర్తి డిమాండ్ చేశారు. అనంతరం మహాసభ డిపో అద్యక్ష కార్యదర్శులుగా గోపాలకృష్ణ, వెంకన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రీజియన్ అద్యక్షులు వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి పద్మావతి, రీజియన్ సహాయ కార్యదర్శి టీసీఎన్ రెడ్డి, సీఐటీయు జిల్లా నాయకులు మురళి, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# భట్టి రాజీనామా చేస్తే నియోజకవర్గంలో దళితలందరికి మేలు: బిజెపి

*బోనకల్, అక్టోబర్ 11, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్యేలు రాజీనామా చేసిన ప్రజలకు మేలు జరిగినట్లు ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే భట్టి విక్రమార్క రాజీనామా చేస్తే దళితులందరికి కూడా మేలు జరుగుతుంది. బీజేపీ ఆద్వర్యంలో మధిర అసెంబ్లీ నియోజకవరనగ స్దాయిలో నిర్వహించిన మహాదర్నా కార్యక్రమంలో పాల్గొని అంబేద్కర్ సెంటర్ నందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తహాశీల్దార్ కారానయలంలో తహాశీల్దార్‌కు వినతిపత్రం అందిచే సందర్భంగా బీజేపీ



నాయకులు, కిసాన్ మోర్చా తెలంగాణ రాష్ట్ర అద్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, జిల్లా అద్యక్షుడు గల్లా సత్యనారాయణ, నియోజకవర్గం కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి విజయరాజులు మాట్లాడారు. ఈ మహాదర్నాలో బోనకల్లు మండల అద్యక్షుడు విరపనేని అప్పారావు, జిల్లా ఉపాద్యక్షుడు గుగులోత్ నాగేశ్వరరావు, యువనేత బీపీ నాయక్, జిల్లా వోబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి జంపాల రవి, కార్యవర్గ సభ్యులు ఏనుగు సుమన్, మండల కార్యదర్శి గంగుల నాగయ్య, యువమోర్చా మండల అద్యక్షురాలు మందా రాజ్యం, వోబీసీ మోర్చా మండల అద్యక్షుడు మరీదు పరశురాముడు, కార్యకర్తలు ఆళ్ళపాడు నుంచి 70మంది దళితులు బోనకల్ నుంచి 30మంది దళితులు ఈ మహాదర్నా కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

# దళితులందరికి దళిత బంధు వర్తింపజేయాలి

## టీఆర్ఎస్‌కు కోవర్టుగా వ్యవహరిస్తున్న భట్టి: శ్రీధర్‌రెడ్డి

*మధిర, అక్టోబర్ 11, ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దళజత బందు పథకాన్ని నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్క దళిత కుటుంబానికి వర్తింపజేయాలని బీజేపీ కిషన్ మోర్చా రాష్ట్రఅద్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మధిరలో బీజేపీ నిర్వహించిన మహాదర్నాలో పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తహాశీల్దాం రాంబాబుకు వినతిపత్రం అందించారు. శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అదికారంలో ఉన్న తెరాస పార్టీ ప్రభుత్వానికి శాసనసభ్యులు భట్టి విక్రమార్క కోవర్టుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. నియోజకవర్గం అభివృద్ధిని పట్టించుకున్న దాఖలాలు లేకుండా పోయాయని పేర్కొన్న ఆయన ప్రతిపక్ష ఎమ్మెల్యేలు రాజీనామాలు చేసిన సందర్బంలో అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిదులు కేటాయిస్తూ వస్తున్నదని మధిర నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే భట్టి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మధిర నియోజకవర్గంలో అత్యధిక శాతం దళిత వర్గాలు ఉన్నాయని అందరికి న్యాయం జరిగేలా ఈ పథకాన్ని వర్తింపచేయాలని, అలాగే ఎస్టీలకు 12శాతం రిజర్వేషన్లు ఈ బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అద్యక్షులు గల్లా సత్యనారాయణ, మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, దళిత మోర్చా రాష్ట్రకార్యదర్శి పెరుమాళ్ళపల్లి విజయరాజు, జిల్లా



ప్రధాన కార్యదర్శి నున్నా రవి, జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు, జిల్లా దళితమోర్చా అద్యక్షులు సుదర్శన్, జిల్ల అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరరావు, జిల్లా ఉపాద్యక్షులు వేణుగోపాల్‌రెడ్డి, గుగులోతు నాగేశ్వరరావు, గుత్తా వెంకటేశ్వర్లు, జిల్లా మహిళామోర్చా అద్యక్షులు దొడ్డా అరుణ, పమ్మి పద్మ, దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతామల్ల వీరస్వామి, దళితమోర్చా జిల్లా కార్యదర్శి దేవరకొండ కోటేశ్వరరావు, ఎస్టీ మోర్చా రవిరాథోడ్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి చంద్రమౌళి, బీజేపీఉపాద్యక్షురాలు



మందా సరస్వతి, బీజేవైఎం జిల్లా కార్యదర్శి కాసిన నాగభూషణం, బియ్యవరపు రామకృష్ణ, నాగేంద్రబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు, కోనా నర్సింహారావు, మధిర పట్టణ అద్యక్షులు పాపట్ల రమేస్, మధిర మండల అదనయక్షులు గుండా శేఖర్‌రెడ్డి, ముదిగొండ మండల అద్యక్షులు కొమ్మినేని సుదఆకర్, బోనకల్ అద్యక్షలు అప్పారావు, వైరా అసెంబ్లీ కన్వీనర్ కోటేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి శ్యామ్, జిల్లా విస్తరక్, కొండా హరీష్, బీజేవైఎం పట్టణ అద్యక్షులు కుక్కల రామ్, మోహన్‌రావు, శ్యామ్ నాగరాజు, శ్రీకాంత్ పాల్గొన్నారు.




## రాజకీయ దిగ్గజం ములాయంకు నివాళి

**- జిల్లా అధ్యక్షులు వెంకటనర్సయ్య**

రఘునాథపాలెం అక్టోబర్ 11 ప్రభాతవార్త:



ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, రాజకీయ దిగ్గజం ములాయంసింగ్ యాదవ్ మృతి పట్ల అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు చిలకల వెంకటనర్సయ్య యాదవ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హాజరైన తెలంగాణ జిల్లా యాదవ సంఘం నాయకులు మాట్లాడుతూ.. యాదవ ముద్దుబిడ్డ ములాయంసింగ్‌ను ఆకస్మికంగా కోల్పోవటం చాలా బాధకరమని పేర్కొన్నారు. సామాజిక సమన్యాయం కోసం ఆయన తుది వరకు చేసిన పోరాటాన్ని గుర్తు చేసుకున్నారు. ములాయం సింగ్ మృతి తీరని లోటు అని దేశం యావత్తు యాదవ జాతి పెద్ద దిక్కును కోల్పోయిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం జిల్లా అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, పొదిల సతీష్ యాదవ్, సత్తి వెంకన్న యాదవ్, దేగల నాగరాజు యాదవ్, పొదిల తిరుపతిరావు, మహిళా కార్యదర్శి కనబండి విజయలక్ష్మి, రాగం కోటేశ్వరరావు, రంగం బాబురావు, మేడుల మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.

## జాతీయ మహాసభల్ని జయప్రదం చేయండి

రఘునాథపాలెం అక్టోబర్ 11 ప్రభాతవార్త:



ఈ నెల 14వ తేదీ నుండి 18 వరకు విజయవాడలో జరిగే సిపిఐ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ మహాసభలకు పెద్ద ఎత్తున జిల్లా నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులను, సానుభూతిపరులను పెద్ద ఎత్తున తరలిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, బుడిగెం వెంకన్న, రావుల హనుమంతరావు, ముద్రబోయిన అప్పారావు, పగడాల అనంతరాములు, లక్కా వీరయ్య,హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

## గిరిజన గురుకుల కళాశాలల్లో ప్రవేశాలు

కాటారం, అక్టోబర్ 11, ప్రభాతవార్త

కాటారం గిరిజన బాలుర, బాలికల కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియంలో ఎంపీసీ 11, బిపిసి 9, ఫిజియో థెరఫీ ఒకేషనల్ కోర్సులె 11 సీట్లు ఖాళీలు ఉన్నట్లు బాలికల కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.చైతన్య తెలిపారు. అదేవిధంగా కాటారం గిరిజన బాలుర కళాశాలలో ఎంపిసీ 29, బిపిసీ 20 ఖాళీలు ఉన్నట్లు ప్రిన్సిపాల్ హరిగొప్పుల రాజేందర్ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున అర్హులైన ఎస్టీ విద్యార్థులు మాత్రమే తమయొక్క ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో రేపు స్పాట్ అడ్మిషన్ కోసం సంప్రదించాలని కళాశాల ప్రిన్సిపాల్‌లు హెచ్ రాజేందర్, ఎన్.రాజేందర్ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎస్సీ,ఎస్టీలపై జరిగే దాడులకు సంబంధించి బాధితులకు న్యాయం చేయాలి

**- జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్**



కొత్తగూడెం, అక్టోబర్ 11 - ప్రభాతవార్త: ఎస్సీ,ఎస్టీలపై జరిగే దాడులకు సంబంధించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌సమావేశ మందిరంలో ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్, సఫాయి కర్మచారుల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎస్సీ,ఎస్టీ చట్టం అమలుతో పాటు ప్రభుత్వ పథకాలు ద్వారా లబ్దిచేకూరేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. 2013 నుంచి 2022 అక్టోబర్ వరకు జిల్లాలో 728 ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదయ్యాయని, వాటిలో 120 కేసులు తప్పుడు కేసులుగా నిరూపణ జరిగినట్లు చెప్పారు. 608 కేసులు నిరూపణ జరిగాయని, వాటిలో 539 కేసులకు చార్జిషీట్ జరిగినట్లు చెప్పారు. 8 కేసుల్లో శిక్ష అమలు జరిగినట్లు చెప్పారు. 223 కేసుల్లో నిర్దోషులుగా విడుదలయ్యారని, 306 కేసులు పెండింగ్ ఫర్ ట్రయల్ దశలో ఉన్నాయని, 71 కేసులు దర్యాప్తు దశలో ఉన్నట్లు చెప్పారు. కేసులు నిరూపణ జరిగిన వాటికి రూ.4.75 లక్షల పరిహారం అందజేసినట్లు చెప్పారు. జిల్లా ఎస్పీ వినీత్ మాట్లాడుతూ... దర్యాప్తు దశలో ఉన్న 71 కేసులు సత్వర విచారణ పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు., ఎస్సీ,ఎస్టీలపై దాడులకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా శిక్షలు అమలయ్యేలా చూస్తామని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, భద్రాచలం ఏఎస్పీ రోహిత్‌రాజు, ఎస్సీ అభివృద్ధి అధికారి అనసూర్య, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, డిప్యూటీ వైద్యాధికారి సుకృత, డీఎస్పీలు, ఎస్సీ,ఎస్టీ కమిటీ సభ్యులు సామ్యానాయక్, లక్ష్మీబాయి, రవికుమార్‌లు పాల్గొన్నారు.



# పత్రికా స్వేచ్ఛకు భంగం

**- విలేఖరిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి**

**- మొద్దునిద్రలో అటవీశాఖ అధికారులు**

**- ఇసుక మాఫియాపై చర్యలు తీసుకోవాలి**

కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 11 - ప్రభాతవార్త: ఎక్కడ ఏ సంఘటన జరిగినా... అక్కడికి వెళ్లి ఆ సంఘటనకు సంబంధించిన విషయాలను విచారించి నిజనిర్ధారణ చేసుకొని ఆ విషయాలన్నీ పత్రికల్లో ప్రచురించి తన కలంతో జనాలకు తెలిసేలా చేస్తున్న పత్రికా విలేఖరులపై దాడులు జరగడం అంటే అది ముమ్మాటికి పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించడమే అవుతుందని పలువురు రాజకీయ నాయకులు, పుర ప్రముఖులు అభిప్రాయ పడుతున్నారు. విలేఖరిపై దాడికి పాల్పడిన ఇసుక మాఫియాను అరికట్టాలని, అలాంటి వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇసుక మాఫియాపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు. జిల్లా కేంద్రం సమీపంలోని లక్ష్మీదేవిపల్లి మండలంలో ఇసుక మాఫియా రెచిపోతోంది. అడ్డొస్తే ఎవరినైనా వదిలేది లేదనే రేంజ్‌లో దాడులకు దిగుతున్నారు. కవరేజ్ కోసం వెళ్లిన విలేఖరిపై ట్రాక్టర్ ఎక్కించిన సంఘటన జిల్లాలో కలకలం రేపుతోంది. ఇసుక దందా ఎలా ఉందంటే ఇసుక అక్రమ రవాణాను జరుగుతున్న సమాచారం అందుకొని వెళ్లిన రిపోర్టర్‌పై ట్రాక్టర్‌తో గుద్దేసి చంపేందుకు ప్రయత్నం చేసిన సంఘటన పాఠకులకు విదితమే. ఈ ఘటనలో సూర్యా దినపత్రికలో పనిచేస్తున్న పాషా అనే విలేఖరికి తీవ్ర గాయాలు కాగా మెరుగైన చికిత్స కోసం ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. విలేఖరిపై జరిగిన దాడిని జిల్లా ప్రజలు తీవ్రంగా ఖండించారు. వార్తా కవరేజ్ కోసం వెళ్లే దాడులకు పాల్పడతారా అంటూ ఇసుక అక్రమార్కులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

- మొద్దునిద్రలో అటవీశాఖ అధికారులు..

ఇసుక మాఫియా విర్రవీగుతుంటే అటవీ శాఖ అధికారులు మొద్దునిద్ర వహిస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇదెక్కడో కాదు లక్ష్మీదేవిపల్లి మండలం అనిశెట్టిపల్లి పంచాయతీలో జరుగుతోంది. అయినా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదంటూ పలువురు చెప్తున్నారు. ఇసుక ర్యాంపులు ఏర్పాటు చేస్తే ఇసుకపై వచ్చే డబ్బులు మొత్తం ప్రభుత్వ ఖజానాలో జమ అవుతుంది. అయితే అలా కాకుండా అడ్డదారిలో ఇసుకను తరలిస్తుండటంతో ఆ డబ్బులన్ని ఇసుకాసురుల జేబుల్లోకి చేరుతోంది. ఒక్కో ట్రాక్టర్‌కు సుమారు రూ.5 వేల వరకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇసుక రవాణా జరుగుతున్న విషయం అధికారులకు తెలిసిందే కానీ ఎవరూ పట్టించుకోవడం లేదు. అటవీశాఖ అధికారులు తమకేమీ పట్టనట్లుగానే వ్యవహరిస్తున్న తీరును చూస్తే పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఎందుకు మొద్దునిద్ర వీడటం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ట్రాక్టర్ల శబ్దాలతో తమకు రాత్రి సమయాల్లో నిద్ర కూడా ఉండటం లేదని, ఇదేమిటని అడిగితే దాడులకు పాల్పడుతున్నారని, ఇసుక మాఫియా మరీ దారుణంగా రెచ్చిపోతున్నామని, తమకు అధికారుల అండదండలు పుష్కలంగా ఉన్నాయని చెప్పున్నారంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు.

**- కఠిన చర్యలు తీసుకోవాలి : కంచర్ల చంద్రశేఖర్‌రావు, జెడ్పీ వైస్ చైర్మన్**



ఇసుక మాఫియా గుట్టు రట్టు చేసేందుకు వార్తా కవరేజ్‌కు వెళ్లిన విలేఖరిపై హత్యాయత్నానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. జిల్లాలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలి. విలేఖరులకు పోలీసులు రక్షణ కల్పించాలి. ఎన్ని ఇబ్బందులు ఉన్నా... ఎంత కష్టమైనా సరే ఏదైనా సంఘటన జరిగినప్పుడు అది కవరేజ్ కోసం వెళ్లక తప్పదు. రాత్రి పగలు అనే తేడా లేకుండా 24 గంటలు ఏడు రోజులు ఆన్ డ్యూటీలోనే ఉంటారు. అలాంటి విలేఖరులపై దాడి చేయడం అమానుషం. పోలీసులు విచారణ జరిపి ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలి : యెర్రా కామేష్, బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**



లక్ష్మీదేవిపల్లి మండలంలోని వాగుల నుంచి ఇసుక ర్యాంపులో అక్రమ ఇసుక తరలిస్తున్నట్లు తెలుసుకొని వార్తా కవరేజ్ కోసం వెళ్లిన విలేఖరిని ట్రాక్టర్‌తో గుద్దించి హత్యాయత్నం చేసిన వారిని శిక్షించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలి. అటవీ శాఖాధికారులు ఏం చేస్తున్నారు. ప్రభుత్వ ఆస్తులను కొల్లగొట్టి ధనార్జనే ధ్యేయంగా ఇసుక మాఫియా దర్జాగా సాగుతుంటే అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.

# ట్రెంచ్ కొట్టించిన పోలీసులు



**- 'వార్త' కథనానికి**

**స్పందించిన అధికారులు**

*లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 11 - ప్రభాతవార్త:*

మండలంలోని అనిశెట్టిపల్లి ఇసుక మాఫియా ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది... వార్త సేకరణకు వెళ్లిన విలేఖరిపై హత్యాయత్నం చేసిన సంఘటనపై మంగళవారం 'వార్తా' దినపత్రికలో ప్రచురితమైన 'రెచ్చిపోయిన... ఇసుక మాఫియా' అనే కథనానికి పోలీసులు స్పందించారు. మంగళవారం ఉదయం హుటాహుటిన అనిశెట్టిపల్లిలోని వాగు చుట్టూ ట్రాక్టర్లు, ఇసుక రవాణా జరగకుండా ఉండేలా ట్రెంచ్ కొట్టించారు. లక్ష్మీదేవిపల్లి ఎస్సై ప్రవీణ్ ఆధ్వర్యంలో జేసీబీ వాహనంతో పెద్దకందకం తీయించారు.

## వీఆర్ఏల ముందస్తు అరెస్టులు

*జూలూరుపాడు, అక్టోబర్ 11 - ప్రభాతవార్త:*

మండలానికి చెందిన వీఆర్ఏలు హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద బతుకమ్మ ఆడి నిరసన తెలియజేసేందుకు బయల్దేరి వెళ్తుండగా జూలూరుపాడు ఎస్సై పోటు గణేష్ ఆధ్వర్యంలో ముందస్తు అరెస్టులు చేశారు. జూలూరుపాడు నుంచి హైదరాబాద్ వెళ్లేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకొని చంద్రుగొండ క్రాస్‌రోడ్ వద్ద బస్సు కోసం వేచి చూస్తుండగా అదే సమయంలో తన సిబ్బందిఓత కలిసి పెట్రోలింగ్ చేస్తుండగా వీరిని గుర్తించి శాంతిభద్రతల సమస్యలతు తలెత్తుతాయో ఏమోనన్న ఉద్దేశంతో కూరపాటి కృష్ణకుమారి, గోపమ్మలతో పాటు వీరికి సహకరిస్తున్న వీఆర్ఏలు ఈసం ప్రసాద్, సయ్యద్ బాహార్ ఆలీ, పూరేటి వెంకటేశ్వర్లును అరెస్టు చేసి స్టేషన్‌కు తీసుకొచ్చారు. సొంతపూచీకత్తుపై వారిని విడుదల చేశారు.




## మల్లారం గ్రామంలో మలేరియా టీం పర్యటన

*పాల్వంచ రూరల్, అక్టోబర్ 11 - ప్రభాతవార్త:*



మండలంలోని ఉల్వనూరు పీహెచ్‌సీ పరిధిలో ఉన్న మల్లారం గ్రామాన్ని జేసీఎంఆర్, ఎన్ఐఎంఆర్ మలేరియా టీం పర్యటించారు. జిల్లా సహాయ మలేరియా అధికారి గొంది వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రక్తనమూనాలు సేకరించారు. ఒందె జంగ్లీ, ఆపండ్‌దేవ్ బట్టు, మిధున్ బండి, గజేంద్ర సాహులతో పాటు మలేరియా జిల్లా కో ఆర్డినేటర్ కృష్ణయ్య, సబ్ యూనిట్ ఆఫీసర్ జేతురాం, కుమారస్వామి, హెచ్ఏ రాంరెడ్డి, సురేష్, ఆశా పూలమ్మలు పాల్గొన్నారు. నాలుగు రోజుల నుంచి మలేరియా గ్రామాలను సందర్శించి మల్లారం, రేగులగూడెం, రాళ్లచెలకలో సర్వే నిర్వహించి వారికి సూచనలు చేశారు.

## అన్నదానంలో పాల్గొన్న రజాక్

*చుంచుపల్లి, అక్టోబర్ 11 - ప్రభాతవార్త:*



మండలంలోని అంబేద్కర్ నగర్ పంచాయతీలో కనకదుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ముగింపు సందర్భంగా గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పాల్గొని అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సకినల సమ్మయ్య, బాబీ, యాకయ్య, రాజ కొమరయ్య, గడప శివ, మురిపిడి పెంటయ్య, ఇనగంటి శ్రీనివాస్, మురిపిడి సురేష్, నరసింగంలు పాల్గొన్నారు.

## 14న గుండాల బహిరంగ సభను జయప్రదం చేయండి

*జూలూరుపాడు, అక్టోబర్ 11 - ప్రభాతవార్త:*




మతోన్మాద బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన అటవీ సంరక్షణ నియమాల సవరణలను వ్యతిరేకిస్తూ ఈ నెల 14న గుండాల మండల కేంద్రంలో అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బహిరంగ సభను ప్రజలుపార్టీలకు అతీతంగా అధిక సంఖ్యలో పాల్గొనాలని నాయకులు కోరారు. ఎన్డీ జూలూరుపాడు సబ్ డివిజన్ కార్యదర్శి గోపాలరావు ఆధ్వర్యంలో గుండెపుడి గ్రామంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ఆదివాసీ గిరిజనుల హక్కులను కాలరాసేందుకు కుట్ర చేస్తుందని ఆరోపించారు. వల్లోజి రమేష్, బత్తుల గోపాలరావు, కుంచం చిన్న వెంకటేశ్వర్లు, జమలయ్య, ముక్కంటి, నాగరాజు, కళావతి, శంకరయ్య, సాంబశివరావులు పాల్గొన్నారు.

## సీపీఐ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

*జూలూరుపాడు, అక్టోబర్ 11 - ప్రభాతవార్త:*



విజయవాడలో సీపీఐ 24వ జాతీయ మహాసభల సందర్భంగా ఈ నెల 14న జరిగే బహిరంగ సభకు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సీపీఐ జూలూరుపాడు మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. భూమికోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం నిరంతరం ప్రజల పక్షాన సీపీఐ పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లంకి మధు, గార్లపాటి వీరభద్రం, చాంద్‌పాషా, శివకృష్ణ, చంటి మహేష్‌లు పాల్గొన్నారు.

## చోరీకేసులో ముగ్గురు అరెస్టు

*సుజాతనగర్, అక్టోబర్ 11 - ప్రభాతవార్త:*

చోరీ కేసులో ముగ్గురు నింధితులను పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. మండలంలోని సర్వారం గ్రామ పంచాయతీలో బొడగుట్ట సమీపంలోని నాయుడు నర్సరీకి అనుకొని ఉన్న క్రషర్ మిల్లు వద్ద ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌లోని రాగి తీగెలను దొంగిలించారు. స్థానిక పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి... కొత్తగూడెంలోని మధురబస్తీకి చెందిన శివకుమార్ అనే వ్యక్తికి క్రషర్ మిల్లు కలిగి ఉంది అక్కడ ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌లో ఉన్న 5 కేజీల రాగి తీగెను ఇనుప ప్లేట్‌లను దొంగిలించారు. అది గమనించిన క్రషర్ మిల్లు యజమాని జాటోత్ నాగేష్, నరసింహా, వీరయ్య వ్యక్తులను పట్టుకొని స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు విచారణ చేసి నమోదు చేశారు. నింధితులను అరెస్టు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




## దివ్యాంగుల సహాయ పరికరాల ఎంపిక శిబిరాలను సద్వినియోగం చేసుకోండి: సతీష్

*కొత్తగూడెం, అక్టోబర్ 11 - ప్రభాతవార్త:*



దివ్యాంగుల సహాయ పరికరాల ఎంపిక శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని టీవీపీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు గుండపనేని సతీష్ అన్నారు. ఎలక్ట్రానిక్ కార్పోరేషన్‌ఆఫ్ ఇండియా లిమిటెడ్ సీఎస్ఆర్ నిధులతో అలింకో సంస్థ, జిల్లా సంక్షేమశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 12, 13, 14 తేదీల్లో జిల్లాలో నిర్వహించే దివ్యాంగుల సహాయ పరికరాల ఎంపిక శిబిరాన్ని దివ్యాంగులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. దివ్యాంగుల సహాయ పరికరాలైన ట్రై సైకిల్, వీల్ చైర్స్, వినికిడి యంత్రాలు, ఆంధుల చేతికర్రలు, రోలోటర్స్, మానసిక వైకల్యంతో బాధపడే పిల్లలకు ఎంఆర్ కిట్స్,స్మార్ట్ కేన్, అంధుల చేతి కర్రలు, ఎల్బో క్రచ్చేస్, రోడ్డు ప్రమాదంలో కాళ్లు, చేతులు కోల్పోయిన వారికి కృత్రిమ అవయవాలు మొదలగు వివిధ రకాల సహాయ ఉప కరణాలు పంపిణీకి ముందుకు రావడం అభినందనీయమని, ఈ నెల 12న మణుగూరు ఎంపీడీవో కార్యాలయం, 13న ఇల్లెందు మార్కెట్ యార్డులో, 14న పాతకొత్తగూడెంలో శిబిరాలు జరగనున్నాయని అన్నారు. దివ్యాంగులు సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, రెండు 2 పాస్ ఫోటోలు, వారి ఫోన్ నంబర్‌తో శిబిరానికి హాజరు కావాలని కోరారు.

## కేజీబీవీలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం

*చంద్రుగొండ, అక్టోబర్ 11 - ప్రభాతవార్త:*



మండల కేంద్రమైన చంద్రుగొండలోని కేజీబీవీలో అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు. సేవ్ ది గర్ల్ ప్రోగ్రాంలో భాగంగా బాల్య వివాహాలు నిరోధక చట్టం 2006, బాలలపై లైంగిక వేదింపుల నిరో8ధక చట్టం 2012, గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ చట్టం 1994, బేటి బచావో బేటి పడావో, విద్యా రక్షణ సంరక్షణ, చైల్డ్‌లైన్ 1098 తదితర వాటిపై ప్రోగ్రాం ఎస్వో శాంతకుమారి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు శకుంతల రాణి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## జ్ఞాన పాఠశాలలో బాలికా దినోత్సవం

*చుంచుపల్లి, అక్టోబర్ 11 - ప్రభాతవార్త:*

అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా రామాంజనేయకాలనీ జ్ఞాన స్కూల్‌లో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం అక్టోబర్ 11న జరుపుకోవడానికి కారణం, వారిపై జరుగుతున్న అత్యాచారాలను అనర్థాలను నివారించి వారి హక్కులను తెలియజేసేందుకు ఐక్యరాజ్యసమితి ఈ దినోత్సవాన్ని ప్రకటించిందని అన్నారు. బాల్య వివాహాలపై వివక్షతపై అవగాహన పెంచడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ బాలికలు, టీచర్లు, సీపీఐ, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ మహిళా సమాఖ్య నాయకులు కరిశ రత్నకుమారి, రమ, భాగ్య, విజయలక్ష్మీలు పాల్గొన్నారు.



# తీరనున్న పోడు గోడు

**పోడు భూముల్లో సర్వేకు రంగం సిద్ధం**
**హక్కులు కల్పించేందుకు మార్గదర్శకాల జారీ**
**మొదలైన అధికారుల కసరత్తు**
**ప్రత్యేక యాప్‌తో హద్దుల నిర్ధారణ**
**దరఖాస్తులను పరిశీలిస్తున్న కమిటీ**



కరకగూడెం,ప్రభాతవార్త:

ఎట్టికేలకు పోడు దరఖాస్తుల పరిశీలనకు రంగం సద్ధమైంది. అటవీ హక్కుల పరిరక్షణ కమిటీల(ఎఫ్ఆర్‌సీ) ఆధ్వర్యంలో క్షేత్రస్థాయికి వెళ్లి నిబంధనలకు అనుగుణంగా ఉన్న భూములను గుర్తించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. కరకగూడెం మండలంలో ఏళ్లుగా సాగుచేసుకుంటున్న గిరిజన, గిరిజనేతర రైతులకు హక్కు పత్రాలు జారీ చేసేందుకు కార్యాచరణలను రూపొందించారు. దరఖాస్తులు స్వీకరించిన పది నెలల తరువాత ప్రభుత్వం పోడు భూముదారులకు హక్కు పత్రాలు ఇచ్చే ప్రక్రియ మొదలు కావడంతో వారిలో ఆశాలు చిగురించాయి. పోడు భూముల సమస్య పరిష్కారానికి జిల్లాల వారీగా కమిటీలు ఏర్పాటు చేసి ఈ నేపథ్యంలో పోడు భూముల సర్వేకు అధికారులు కసరత్తు మొదలు పెట్టారు.

### పోడు హక్కుపత్రాలు

పోడు భూముల హద్దులు, సర్వే నెంబర్లు, అర్హుల వివరాలు పక్కాగా తేల్చందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయేగించ నున్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ఫీల్డ్ ఏరియా మేజర్ అనే కొత్త యాప్‌ను రూపొందించారు. పోడు భూములను సర్వే చేసే, అలాగే పోడు భూమి కోసం దరఖాస్తును పరిశీలించే సంబధిత శాఖల అధికారులు తమ మొబైళ్లలో ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలనే అదేశాలు అయ్యాయి, పంచాయతీ కార్యదర్శులతో పాటు అటవీశాఖ సిబ్బంది గ్రామాల వారీగా రోజుకు పది దరఖాస్తులు క్షేత్ర స్తాయిలో పరిశీలించాల్సి ఉంటుంది. జిల్లా అధికారులు గ్రామాల వారీగా సర్వే సిబ్బందికి అవసరమైన సూచలనలు, సలహా చేసారు. యాప్ వినియో గంపై, పోడు భూముల సర్వే నిర్వహణపై శిక్షణ కూడా ఇచ్చారు..

### సర్వే ఇలా..

అటవీశాఖ సిబ్బందితో పాటు గ్రామ పంచాయతీ, కార్యదర్శి, వీఆర్ఏలు సర్వేలో సభ్యులుగా ఉంటారు. గ్రామాల వారిగా దరఖాస్తులు చేసుకున్న వారి సర్వే నెంబర్ల వారీగ ఎంత మేరకు సాగు చేస్తున్నారు? భూ విస్తీర్ణం ఎంత? నాలుగు వైపుల ఏ రైతులు ఉన్నారనే వివరాలను తెలుసుకుంటారు. దీనికోసం సంబందిత రైతు సాగు చేసే భూమి దగ్గరకు వెళ్లి మొబైల్‌లో యాప్‌ను తెరిచి భూమిచుట్టు నడవాల్సి ఉంటుంది ప్రారంభించిన చోటు నుంచి తిరిగి అక్కడికి చేరుకునే వరకు నడక పూర్తి చేస్తే ఆ భూమి మొత్తం చుట్టు కొలత అందులో నమోదు అవుతుంది. తరువాత దరఖాస్తులో ఉన్న కోడ్ నెంబర్, సర్వే నెంబర్, రైతు పేరు నమోదు చేసి, అక్కడే సంభందిత రైతు ఫోటో కూడా తీసుకుంటారు రోజు పది దరఖాస్తులు క్షేత్ర స్తాయిలో పరిశీలించాలని ఆదేశాలున్నాయి. భూ ఊవిస్తీర్ణం తేల్చాలంటే సాగు చేసే ఆభూమిచుట్టు తిరగాల్సి ఉంటంది. రైతుల వారీగా క్షేత్రస్తాయిలో సర్వే చేయాలంటే మూడు నెలలు పట్టే అవకాశం ఉంది.

### మార్గదర్శకాలు

ముందుగా దరఖాస్తుల దారుడికి పంచాయతీ కార్యదర్శి నోటీసు జారి చేస్తారు. అనంతరం నిర్దేశించిన సమయంలో ఎఫ్ఆర్సి కమిటీ సభ్యులు అటవీ, రెవిన్యూ, భూ కొలతల అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేస్తారు. గ్రామ సభ నిర్వహించి అందరి సమక్ష్యంలో ఆయ దరఖాస్తులకు ఆమోదం తెలుపుతారు. దరఖాస్తును తిరస్కరిస్తే ఆర్డీవో నేతృత్వంలో డివిజన్ స్థాయి కమిటీకి 60 రోజుల్లోపు తిరిగి విన్నవించుకోవచ్చు, అక్కడ తిరస్కరిస్తే కలెక్టర్ ఆద్వర్యంలో జిల్లా కమిటీకి దరఖాస్తు చేసుకోవచ్చు, కలెక్టర్ నేతృత్వంలో డిఎఫ్‌వో, గిరిజన సంక్షేమ శాఖ అధికారి, ఎస్టీతో పాటు, ఐదుగురు గిరిజన ప్రజా ప్రతినిధులన్న కమిటీదే తుది నిర్ణయంగా ప్రభుత్వం ఆమోదిస్తుంది.

### సర్వేతో స్పష్టం

పోడు భూములు సాగు చేస్తున్నట్టు రైతుల వద్ద ఆధారాలు ఉండాలి. దరఖాస్తుల్లో రైతు సాగు చేసే భూముల హద్దులు, విస్తీర్ణం తేల్చిన తరువాత 2005 డిసెంబర్ 13 నాటికి ఎంత భూమిలో రైతు సాగు చేస్తున్నారు? తరువాత రోజుల్లో విస్తీర్ణం ఏ మేరకు పెరిగింది? భూమిలేని వాళ్లు, భూమి తక్కువగా ఉన్న ఎక్కువ విస్తీర్ణం రాసుకున్న సర్వేలో తేలిపోతుంది. దరఖాస్తు దారులుకు సరైన న్యాయం జరగడంతో పాటు ఇప్పటి వరకు లేని అటివీ శాఖ భూముల హద్దులు పక్కాగా గుర్తించే వీలుంది. భవిష్యత్తులో అటవీ భూమి ఆక్రమణకు గురి కాకుండా ఉంటుంది. గిరిజన నేతరులు మాత్రం మూడుతరాల ఆధారాలు చూపాల్సి ఉంటుంది.



## కలెక్టరేట్‌లో అంతర్జాతీయ బాలికా దినోత్సవం

కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 11 - ప్రభాతవార్త:

అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని కలెక్టరేట్‌లో నిర్వహించారు. కలెక్టర్ అనుదీప్ చేతుల మీదుగా గోడపత్రికను ఆవిష్కరించారు. ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందజలో ఉండాలని, లింగ వివక్షతను పూర్తిస్థాయిలో నిర్మూలించాలని, బాలికా దినోత్సవం సందర్భంగా బాలికలను అభినందించారు. డీడబ్ల్యూవో వరలక్ష్మీ, సీడబ్ల్యూసీ మెంబర్ సాధిక్‌పాషా, సుమిత్రాదేవి, సీడీపీవో లెనీనా, ఐసీపీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రూప్ 3, 4 ఉద్యోగాలకు తయారయ్యే అభ్యర్థులకు ఉచిత శిక్షణ

కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 11 - ప్రభాతవార్త:

టీఎస్‌పీఎస్‌సీ గ్రూప్ 3, 4 ఉద్యోగాలకు తయారయ్యే అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ స్టడీ సెంటర్ ఆధ్వరర్యంలో జిల్లాలోని అభ్యర్థులకు ఈ నెల 11 నుంచి ఉచిత శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయని, అర్హులైన వారు నేరుగా జిల్లా కార్యాలయంలో ఈ నెల 15వ తేదీలోపు ధరఖాస్తులు అందించాలని కోరారు. ఇతర వివరాలకు బీసీ స్టడీ సర్కిల్‌లో 80744- 295190, 9000671567 నంబర్లను సంప్రదించాలని కోరారు.

## సింగరేణి ఉన్నత పాఠశాలలో బాలికా దినోత్సవం

కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 11 - ప్రభాతవార్త:



కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్‌లోని సింగరేణి ఉన్నత పాఠశాలలో మంగళవారం బాలికా దినోత్సవాన్ని నిర్వ హించారు. హెచ్‌ఎం జీఎం ప్రభాకర్ పాల్గొని మాట్లాడుతూ... బాలికలు అన్ని రంగాల్లో దూసుకెళ్లాలని ఆకాంక్షించారు. సమాజంలో ఆడపిల్లలపై జరిగే దురాగతాలను ఎదిరించే స్వీయ రక్షణ శిక్షణ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.కల్యాణి, సాబేరా బేగం, ఆనంద కుమారి, అరుణశ్రీ, సీర ప్రసన్న, సాయి సుజాతలు పాల్గొన్నారు.

## కిచెన్ షెడ్ నిర్మాణం, బ్లడ్ బ్యాంక్ విస్తరణ త్వరిత గతిన పూర్తి చేయాలి : ఐటీడీఏ పీఓ

భద్రాచలం ప్రభాతవార్త:



ఏరియా ఆసుపత్రి భద్రాచలం నందు ఐటీడీఏ నిధుల ద్వారా చేపడుతున్న కిచెన్ షెడ్ నిర్మాణం, బ్లడ్ బ్యాంక్ విస్తరణ త్వరిత గతిన పూర్తి చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతం సంబంధిత వైద్యాధికారులకు సూచించారు. మంగళవారం నాడు తన ఛాంబర్‌లో ఇటీవల జిల్లా ఆస్పత్రులు సమన్వయ అధికారిగా బాధ్యతల స్వీకరించిన డాక్టర్ రవిబాబు, పిఓని మర్యాదపూర్వకంగా కలిసి జిల్లాలోని ఆసుపత్రుల అభివృద్ధికి తీసుకోవలసిన విషయాల గురించి పిఓకి తెలిపారు. అలాగే ప్రాంతీయ ఆసుపత్రులు ఇల్లందు, అశ్వరావుపేటలోని ఆసుపత్రులను అభివృద్ధి చేయడానికి నిధులు మంజూరు చేయాలని ప్రాజెక్ట్ అధికారిని కోరగా ఆయన సానుకూలంగా స్పందించి త్వరలో విడుదల చేస్తామని, కానీ మారుమూల ప్రాంతాలలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సక్రమంగా నడిచే విధంగా చూడాలని, వర్షాకాలం నడుస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున, సిబ్బంది అందరూ వారు పనిచేసే ఆరోగ్య కేంద్రాలలో అందుబాటులో ఉండే విధంగా చూడాలని రవాణా మార్గం సరిగా లేని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అవసరమైన మందులు అడ్వాన్సుగా అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యానికి వచ్చే ప్రతి గిరిజనులకు సక్రమంగా వైద్యం చేసేలా చూడాలని, ముఖ్యంగా గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, నెలలు నిండిన గర్భిణీ స్త్రీలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు దగ్గరగా ఉండేలా ఏర్పాట్లు చేయాలని ఆయన వైద్యాధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏరియా ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ రామకృష్ణ, ఐటిడిఏ ప్రోగ్రాం మేనేజర్ బీసీ రాముడు, వైద్య విధాన పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నాళ్లీ న(ర)డకయాతన

**-ములకపాడు రహదారిపై తరుచూ పడిపోతున్న వాహనాలు**
**-ఆర్ అండ్ బీ రహదారికి మరమ్మత్తులు చేపట్టాలి**
**-సంవత్సరాలుగా గడుస్తున్నా పట్టించుకోని ఆర్ అండ్ బీ శాఖ అధికారులు**
**-చెరువును తలపిస్తున్న ములకపాడు వద్ద ఆర్ అండ్ బీ రహదారి**



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని రెండవ అతిపెద్ద రహ దారి అయిన ములకపాడు టూ కొత్తపల్లి ఆర్ అండ్ బీ రహదారి శిథిలావస్థకు చేరి వాహనదారులు ప్రమాదాలకు గురై మృతిచెందిన సంఘటనలు ఎన్నో జరిగిన సంబం ధిత ఆర్ అండ్ బీ శాఖ అధికారులు ఆ రహదారికి మర మ్మత్తులు చేపట్టకపోవడం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుంది. మండలంలోని అనేక గిరిజన గ్రామాలను ఉన్న ఆ రహదారిని గతంలో ఎల్ ఎల్ రోడ్డుగా పిలిచేవారు. రాష్ట్ర విభజన తరువాత లక్ష్మీపురం గ్రామం ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించగా ప్రస్తుతం దుమ్ముగూడెం మండలంలోని ములకపాడు నుండి కొత్తపల్లి గ్రామం వరకు తెలంగాణ రాష్ట్రంలో ఉంది. ఇదిలా ఉంటే ఎన్నో సంవత్సరాలుగా శిథిలావస్థలో ఉన్న ఈ రహదారిపై అనేక ప్రమాదాలు జరిగి పలువురు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఎన్నో జరిగాయి. ములకపాడు నుండి అడవి రామవరం క్రాస్‌రోడ్డు వరకు రహదారి పూర్తిగా దెబ్బతిన్నది. దీంతో ఈ 10 కిలోమీటర్ల దూరంలో ప్రయాణించేందుకు వాహన దారులు నానా అవస్థలు పడుతున్నారు. ములకపాడు వద్ద ఈ రహదారిపై వర్షపు నీరు చేరి చిన్నపాటి చెరువును తలపిస్తుంది. ఆ నీటిలో ద్విచక్రవాహనాలు వాహనదారులు రోడ్డుపై ఉన్న గోతులను అంచనా వేయలేక నిత్యం అనేక వాహనదారులు కింద పడుతు న్నారు. కనీసం కొత్తరోడ్డు నిర్మాణం అలా ఉంచితే కనీసం పెద్ద గోతులో నీరు నిల్వ ఉన్న తాత్కాలిక మరమ్మ త్తులనైనా చేపట్టాలని వాహనదారులు, ఆ ప్రాంతవాసులు అదికారులకు మొర పెట్టుకుంటున్నారు.

మండలంలోనే రెండవ అతిపెద్ద ప్రధాన రహదారి అయిన ఈ రహదారి అంతర్ రాష్ట్రాలైన ఛత్తీస్‌ఘడ్, ఒడిస్సా, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్‌లకు వెళ్ళే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుంది. ఈ రోడ్డు నిర్మాణం చేసి సుమారు 15 -20 సంవత్సరాలు కావస్తుంది. దీంతో గత కొన్ని సంవత్స రాలుగా కురిసిన వర్షాలకు, వరదలకు రహదారి పూర్తిగా శిథిలావస్థకు చేరింది. నిత్యం ఆ రహదారిపై సుమారు మండలంలోని 20 గ్రామాలకు చెందిన ప్రజలు వివిధ పనులకు మండల కేంద్రానికి వచ్చి పోతుంటారు. ఇక పాదచారులు, సైకిలిస్టులు, మహిళలు, ములకపాడు నుం డి ఆ రహదారిపై వెళ్ళాలంటే భయబ్రాంతులకు గురవు తున్నారు. సంబంధిత అధికారులు, ప్రజలు ఎదుర్కొ ంటున్న ఈ సమస్యలపై తగిన చర్యలు చేపట్టి తాత్కాలిక మరమ్మత్తులనైనా చేపట్టాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు.

# నూతన కలెక్టరేట్ భవనాలను పరిశీలించిన కలెక్టర్

ఖమ్మం, అక్టోబర్ 11, ప్రభాతవార్త ః

సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయ పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అన్నారు. మంగళవారం కలెక్టర్ నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆర్చ్ పనులు పురోగతిలో ఉండగా, ఇంటర్నల్ రహదారి, గ్రీనరీపనులు చేపట్టాల్సి ఉందని ఆయన అన్నారు. తలుపులు, కిటికీల బిగింపు పనులు జరుగుతున్నట్లు తెలిపారు. చిన్న చిన్న



పినిషింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. కూలీల సంఖ్య పెంచాలని ఆయన అన్నారు. టైల్స్ పనులు, సానిటరీ పనుల్లో వేగం పెంచాలన్నారు. ఫ్యాన్లు, లైట్లు సరఫరా అయినవి వెంట వెంటనే ఏర్పాటు చేయాలని,



గ్రౌండ్ ఫ్లోర్ పూర్తి స్థాయిలో మొదటగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా ఆర్ అండ్ బి ఇఇ శ్యామ్‌ప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నమ్మినవారు ధన్యులు వారిదే పరలోకరాజ్యం

**యావే సమాజ ప్రార్దన మందిర పాస్టర్ పాలడుగు రత్నపాల్**

ఖమ్మం (కల్చరల్), అక్టోబర్ 11, ప్రభాతవార్త

లోక రక్షకుడు యాఘవ మేస్సీయ అని యావే సమాజ ప్రార్దన మందిర పాస్టర్ పాలడుగు రత్నపాల్ అన్నారు. యాషువ మెస్సీయ జన్మ దినాన్ని పురస్కరించుకుని మంగళవారం ఖమ్మం నగరంలోని అంబేద్కర్ భవన్‌లో పర్ణశాలల పండుగ గురించి పాస్టర్ రత్నపాల్ మాట్లాడుతూ.... యాషువ మెస్సీయ జన్మది నమైన పర్ణశాలల పండుగ బైబిల్, క్యాలెండర్ ప్రకారం 7వ నెల ఏతనిము 15వ తేదీన పుట్టాడని, దానినే పర్ణశాలల పండుగ అంటారని తెలిపారు. బైబిలంతటిలో ప్రవక్తలు, యాషువ మెస్సీయ, శిష్యులు, అపోస్తులలు పండుగను అనుసరిసూనత ఆచరించారని పేర్కొన్నారు. ఇది 8దినములు ఉత్సవంతో కూడిన పర్ణశాలల పండుగని, ఇది దేవుని ప్రజలైన ఇశ్రాయేలీయుల ఆచారమన్నారు. పర్ణశాలల పండుగ గూర్చి బైబిల్ అంతటిలో 359సార్లు గొప్పగా వ్రాయబడిందని, ఇది సెప్టెంబర్, అక్టోబర్ వచేనచ పౌర్ణమికి దగ్గరగా ఉంటుందని తెలిపారు. ఈ పర్ణశాలల పండుగ మహోత్సవంలో బొజ్జ వివేక్, బాసింగు ప్రసాద్, మోదుగు మోసే, ప్రశాంత్, పౌలు (రూప్ల), కొరకొప్పుల డేవిడ్, అంబోజి జీవ రత్నం, వంగూరి ఏలీయా,గడ్డం ఏబేలు, పాల డుగు జీవన్, మనోహ, పాలడుగు అనిత, కొరకొప్పుల సునీత, రిబ్కా ,.రూతు, స్వరూప, సుజాత, కళమ్మ, పుప్పమ్మ, ఎస్తేరు, వంగూరి సౌజన్య పాల్గొన్నారు.

## మహాసేన చేయూత

రఘునాథపాలెం అక్టోబర్ 11 ప్రభాతవార్త:

జిల్లా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహాసేన అధ్యక్షులు మందా సంజీవరావు ఆధ్వర్యంలో భగవాన్ నాయక్ తండాలో ఇటీవల అకాల మరణం చెందిన అబ్రహం చారి కుటుంబానికి చేయూతనందించారు. జిల్లా కమిటీ వారి కుటుంబానికి ఆర్థిక సాయం కింద రూ. 10వేలు ఈ సందర్భంగా అందజేశారు. కుటుం బ సభ్యులను పరామర్శించిన అనంతరం వారికి అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహాసేన బీసీ అధ్యక్షులు అంగడాల అనిల్ యాదవ్, ఖమ్మం నియోజకవర్గ అధ్యక్షులు పసలపూడి రమేష్, జిల్లా యూత్ అధ్యక్షులు మారపాక పృద్వి, టౌన్ అధ్యక్షులు వడకాల ప్రవీణ్ యాదవ్, రఘునాథపాలెం మండల శాఖ అధ్యక్షులు బండారు ప్రభాకర్, జిల్లా ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు తేజావత్ హుస్సేన్, వైరా నియోజకవర్గ అధ్యక్షులు ఎల్ జీవరత్నం, తెల్లారిపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల్లో కలెక్టర్ తనిఖీ



రఘునాథపాలెం అక్టోబర్ 11 ప్రభాతవార్త:

రఘునాథపాలెం మండలం పంగిడి గ్రామంలో మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను మంగళవారం జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ తనిఖీ చేశారు. పిల్లలకు యూనిఫామ్ పంపిణీ చేసింది లేనిది అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లో ఏఏ తరగతిలో ఎంత మంది విద్యార్థులు ఉన్నది, ఎంత మంది ఉపాధ్యాయులు ఉన్నది అడిగి తెలుసుకున్నారు. 2వ, 5వ తరగతి విద్యార్థులను ఒకే గదిలో కూర్చుండబెట్టి క్లాస్ చెప్పడంపై ప్రధానోపాధ్యాయినిని ప్రశ్నించారు. ఇలా చేయకూడదని, విడివిడిగా క్లాసులు చేపట్టాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో హాజరును పరిశీలించారు. 23 మంది పిల్లలకు 11 మంది హాజరుపై అసంతృప్తి వ్యక్తం చేసి, పిల్లలందరూ హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెండో అంగన్వాడీ కేంద్రం మూసి ఉండటంపై కారణం అడగగా, డ్రైడేలో పాల్గొనుటకు వెళ్లినట్లు అంగన్వాడీ టీచర్ సమాధానం ఇచ్చారు.ఏ కార్యక్రమమమైన అంగన్వాడీ కేంద్రం పనివేళల తర్వాత చూడాలని, కేంద్రం పనివేళల్లో అందుబాటులో ఉండాలని హెచ్చరించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాసరావు, ఉపాధ్యాయురాలు శివలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి రావటం ఖాయం

**-జిల్లాలో జోడో యాత్రకు శ్రీకారం**
**-జింకలతండాలో జిల్లా నేతలు**
**-150 రోజుల పాటు కొనసాగింపు**
**-గ్రీన్ కాలనీలో సమస్యల ప్రస్తావన**
**-అడుగడుగునా గిరిజనుల నీరాజనాలు**

రఘునాథపాలెం అక్టోబర్ 11 ప్రభాతవార్త:

జిల్లాలో జోడో యాత్రకు గ్రామ గ్రామాన గిరిజనులు నీరాజనాలు పలుకుతున్నారని జిల్లా కాంగ్రెస్ కమిటీ యాత్ర బృందం నిర్వాహకులు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నగర కమిటీ అధ్యక్షుడు మహ్మద్ జావిద్‌లు పేర్కొన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన పాదయాత్రకు మద్ధతుగా ఖమ్మం నియోజకవర్గంలోని రఘునాథపాలెం మండలం జింకలతండ నుంచి శ్రీకారం చుట్టారు. అడుగడుగునా గిరిజనులు స్వాగతం పలికి వారిని తండాల్లోకి తోడుకొని వెళ్లారు. సుమారు 150 రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా రథయాత్ర కొనసాగుతుందని వివరించారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని సిఎం కేసీఆర్ మాయమాటలతో రాష్ట్రాన్ని దోచుకుంటున్నాడని విమర్శించారు. ప్రజలను మభ్యపెడుతూ అందినకాడికి జేబులు నింపుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటం తథ్యమని, ప్రజలు ఎవరూ అధైర్యపడవద్దని, సంక్షేమం, అభివృద్ధి దిశగా ప్రభుత్వం రాగానే ఖచ్చితంగా అమలు చేస్తుందని పేర్కొన్నారు. రాహుల్‌గాంధీ పేద ప్రజల కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కన్యాకుమారి నుండి కాశ్మీర్



వరకు జరుగుతున్న జోడో యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. నియోజకవర్గంలో కేవలం నాలుగు రోడ్లు,మూడు కిలో మీటర్ల దూరంలో పౌంటెన్‌లు పెట్టి ఎంతో అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకోవటం శోచనీయం అన్నారు. అభివృద్ధి అంటే జిల్లా మొత్తం చేయాలని, కేవలం ఒక్క నియోజకవర్గానికి పరిమితం చేయటం ఎంత వరకు సమంజసమని పేర్కొన్నారు.దళితబంధు కొంత మందికి మాత్రమే మంజూరు చేసి మిగిలిన వారికి మొండిచేయి చూపటం పట్ల దళితుల్లో వ్యతిరేకత ఏర్పడిందన్నారు. చెరువుల్లో చేప పిల్లలు వదలడం, పల్లెల్లో గొర్రెల పంపిణీ ఉచిత పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందడం లేదన్నారు. జింకలతండా పంచాయతీ శివారు గ్రీన్ కాలనీలో గిరిజనులు వారి సమస్యలను జోడో యాత్ర బృందానికి ఏకరువు పెట్టుకున్నారు. ఈ బృందంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, నాయకులు మలీదు వెంకటేశ్వర్లు, కరుణాకర్‌రెడ్డి, రవి, శంకర్ నాయక్, శ్రీశైలం యాదవ్, శంకర్, గౌస్, రజియ, స్వరూప, రెంటాల ప్రసాద్, నరసింహారావు, అంతోటి శివ, కృష్ణ, తేలపట్ల శివ తదితరులు పాల్గొన్నారు.




## పీజీలో ప్రవేశాలకు ఆహ్వానం

ఖమ్మం (విద్యావిబాగం), అక్టోబర్ 11, ప్రభాతవార్త ః

ఖమ్మం నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు ఈ నెల 15లోగా దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంకాం, ఎంఏ (తెలుగు) కోర్సుల్లో చేరవచ్చని తెలిపారు. సీపీజీఈటీ (సీపీ గెట్)-2022 అర్హత పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినులు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేయించుకొని కౌన్సిలింగ్‌లో తమ కళాశాలను ఎంపిక చేసుకోవాలని సూచించారు.



## యువ ఉత్సవ్ పోటీలకు దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మం అక్టోబర్ 11 ప్రభాతవార్త:

నెహ్రూ యువ కేంద్రం ఖమ్మం, క్రీడల మంత్రిత్వశాఖ భారత ప్రభుత్వం సౌజన్యంతో ఖమ్మం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయిలో యువ ఉత్సవ్ కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు నెహ్రూ యువ కేంద్రం జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ ఒక ప్రకటనలో తెఇపారు. జిల్లా స్థాయిలో సాంస్కృతిక, వక్తృత్వ, పెయింటింగ్, పద్య, రచన పోటోగ్రఫీ యూత్ కన్వెన్షన్ అనే ఆరు రకాల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వయస్సు 15 నుండి 29 సంవత్సరాల లోపు ఉండి, నెహ్రూ యువ కేంద్రం ద్వారా 2017 నుండి 2021 వరకు నిర్వహింంచిన జిల్లా స్థాయి వక్తృత్వ పోటీలో గెలుపొందిన విజేతలు ప్రస్తుత పోటీలకు అనర్హులన్నారు. ఫోటోగ్రఫీ పోటీలకు ప్రథమ నగదు బహుమతి 1000 రూపాయలు, ద్వితీయ బహుతి 750 రూపాయలు, తృతీయ బహుమతి 500 రూపాయలు కాగా వక్తృత్వ పోటీ, డిస్ట్రిక్ కల్చరల్ ఫెస్టివల్ గ్రూప్ ఈవెంట్ పోటీ విజేతలకు ప్రథమ నగదు బహుమతిగా 5000ల రూపాయలు, ద్వితీయ బహుమతి 2500 రూపాయలు, తృతీయ నగదు బహుమతి 1250 రూపాయలు, విజేతలకు ఒక్కొక్కరికి 1500 రూపాయల చొప్పున నగదు బహుమతి అందజేయబడుతుంని తెలియజేశారు. ఫుడ్, స్ట్రీట్స్, ల్యాండ్ స్కేప్, ప్రకృతి, జంతువులు, ఆర్కిటెక్చర్ మొదలైన అంశాలపై మొబైల్ ఫోటోగ్రఫీ పోటీ ఉంటుంది. రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు ఈ నెల 15 వరకు ఉంటుందని నెహ్రూ కేంద్రం జిల్లా యూత్ ఆఫీసర్ తెలిపారు. మరిన్ని వివరాలకు నూకల మోహన్‌కృష్ణ సెల్ 701315985, కన్నకంటి నాగాచారి 8919333354 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

## నేటి నుంచి ప్రభుత్వ ఆసుపత్రిలో సదరం శిబిరం

వైద్యవిభాగం ఖమ్మం అక్టోబర్ 11 ప్రభాతవార్త:

ఖమ్మం నగరంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఈ నెల 12 వ తేదీ నుండి 27వ తేదీ వరకు సదరం శిబిరం జరుగుతుందని సూపరిటెండెంట్ బి. వెంకటేశ్వర్లు తెలిపారు. మండలాలలోని అర్హత కలిగిన దివ్యాంగులు ఈ శిబిరాన్ని వినియోగించుకోవాలని సూచించారు. శిబిరానికి హాజరయ్యే దివ్యాంగులు మీ సేవా కేంద్రం నందు బుకింగ్ చేసుకున్న స్లాట్ రశీదు, ఆధార్ కార్డు జిరాక్స్, ఫాస్‌పోర్టు సైజు ఫోటో అందజేయాల్సి ఉంటుంది. గతంలో వివిధ ఆసుపత్రుల నందు చూయించుకున్న పత్రాలను సైతం తీసుకొని వెళ్లి శిబిరానికి హాజరుకావాలని పేర్కొన్నారు. మీ సేవా కేంద్రాల్లో విధిగా స్లాట్ బుక్ తప్పనిసరిగా చేయించుకున్నవారు మాత్రమే సదరం శిబిరంలో అర్హులుగా పరిగణిస్తారు. ప్రభుత్వ ఆసుపత్రి నందు వైద్యాధికారుల సమక్షంలో నిర్వహించే సదరం శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొత్తగా దరఖాస్తు చేసుకునేవారు, రెన్యూవల్ చేసుకునేవారు సైతం, దివ్యాంగులు ఇట్టి సదరం శిబిరంకు హాజరుకావచ్చని తెలిపారు.




## ప్రభుత్వ విప్ రేగాను కలిసిన టీఆర్ఎస్వీ నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, ఆక్టోబర్11:



ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావును మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ వద్ద ఉమ్మడి ఖమ్మం జిల్లా టీఆర్ఎస్వీ నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. టీఆర్ఎస్వీ రాష్ట్ర, ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల పది శాతం రిజర్వేషన్లు మెజార్టీ ఆదివాసీలకు ప్రాధాన్యం కల్పించాలి

### ఆదివాసీ ఐకాస కన్వీనర్ వాసం రామకృష్ణదొర

మణుగూరు, ప్రభాతవార్త, ఆక్టోబర్11:



నూతనంగా తెలంగాణ ప్రభుత్వం జీవో నెం.33 ద్వారా గిరిజనులకు ప్రకటించిన పది శాతం రిజర్వేషన్లను మెజార్టీ ఆదివాసీలకు ప్రాతినిధ్యం వహించాలని ఆదివాసీ ఐకాస కన్వీనర్ వాసం రామకృష్ణదొర అన్నారు. ఆయన మంగళవారం మణుగూరులో జరిగిన ఆదివాసీ ఐకాస కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వాలు అమలు పరిచిన 6 శాతం రిజర్వేషన్ ఆదివాసీలకు అందని ద్రాక్షలా ఉందన్నారు. నేటికీ ఆదివాసీలు రిజర్వేషన్ అనుభవించలేదని అన్నారు. నూతన 10 శాతం రిజర్వేషన్‌లో ఆదివాసీలకే మెజార్టీ ప్రాధాన్యం కల్పించాలన్నారు. ప్రస్తుతం పోడు భూముల సర్వేలు తూతూ మంత్రంగా ఆదివాసీలన మభ్యపెట్టేలా ఉన్నాయన్నారు. మణుగూరు పరిసర ప్రాంతాల్లో 1/70 చట్టంకు విరుద్ధంగా జరుగుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని వెంటనే అరికట్టాలన్నారు. ఇసుక దందా యథేచ్ఛగా కొనసాగుతున్న రెవెన్యూ శాఖ పట్టించుకోవడం లేదన్నారు. ఈ సమావేశంలో గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గొగ్గల రామకృష్ణదొర, జిల్లా నాయకులుకొమురం రాంమూర్తి, తుడుందెబ్బ మండల అధ్యక్షులు పడిగ నారాయణ, కార్యదర్శి కొమురం సైదులు, మడకం శ్రీనివాసరావు, కుర్సం సారయ్య, పర్శిక నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏలను అదుపులోకి తీసుకున్న పోలీసులు

అశ్వాపురం,అక్టోబర్11,ప్రభాతవార్త.

తమ న్యాయమైన డిమాండ్ల సాధనకోసం గత 79రోజులుగా సమ్మెచేస్తున్న మండల వీఆర్ఏలు మంళవారం రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు హైదరాబాద్ సెక్రటేరియట్ ముట్టడికి వెళ్తున్న విషయం తెలుసుకున్న ఎస్సై నాగుల్‌మీరా వారిని ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు.పోలీసుల అదుపులోవున్న వారిలో వీఆర్ఏలు శేఖర్,నాగయ్య,ప్రదీప్,టి వెంకట్, నరేష్‌రెడ్డి, రాజకుమార్,వెంకటేశ్వర్లు వున్నారు.



## ఎంపీ రాజ్యసభ సభ్యులు బండి పార్థ సారధి రెడ్డికి ఘనస్వాగతం పలకాలి

### ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు

మణుగూరు, ప్రభాతవార్త, ఆక్టోబర్11:

ఈ నెల 17న రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధిరెడ్డి ఖమ్మం జిల్లాకు వస్తున్న సందర్భంగా టీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున స్వాగతం పలకాలని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 17న బండి పార్థసారధిరెడ్డి ఖమ్మం జిల్లాకు వస్తున్న సందర్భంగా తల్లాడ నుంచి సత్తుపల్లి వరకు వేలాది బైకులు, కార్లతో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 18న ఎంపి స్వగ్రామంలో



ఏర్పాటు చేసిన సమావేశానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, నాయకుల, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీ, ఎమ్మెల్సీలు తదితరులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు.

## పీహెచ్‌డీ, పే డేలపై ఆంక్షలు ఎత్తివేయాలి

### సీఐటీయూ మణుగూరు బ్రాంచి కార్యదర్శి వి.వెంకటరత్నం

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్11:




సింగరేణి యాజమాన్యం కార్మికులపై విధించిన పీహెచ్‌డీ, పే డే ఆంక్షలు వెంటనే ఎత్తివేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) బ్రాంచి కార్యదర్శి వల్లూరు వెంకటరత్నం అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఏరియా పీవీ కాలనీ సీఐటీయూ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సింగరేణి సంస్థ యాజమాన్యం పొదుపు పేరుతో కార్మికులను ఆర్థికంగా నష్టపరచడం న్యాయం కాదన్నారు. కార్మికులను ఆర్థికంగా బలోపేతం చేసి ఉత్సాహంతో పని చేయించాలని యాజమాన్యం డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎం.లక్ష్మన్‌రావు, ఎన్.ఈశ్వర్‌రావు, రాంమూర్తి, ప్రభాకర్‌రావు, విల్సన్‌రాజు, బుచ్చిరెడ్డి, బిక్షపతి, ముజాఫర్, శ్రీను, సుమన్, వినోద్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన ప్రత్యేక వైద్యశిబిరం

అశ్వాపురం,అక్టోబర్11,ప్రభాతవార్త.



భద్రాచలం సమీకృత గిరిజాభివృద్ధి సంస్థ,వైద్య ఆరోగ్యశాఖ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం గొందిగూడెంలో నిర్వహించిన ప్రత్యేక ఉచిత వైద్యశిబిరం విజయవంతమైంది.ఈ శిబిరాన్ని ఎంపీపీ ముత్తినేని సుజాత ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతంలో ప్రత్యేక వైద్యశిబిరాన్ని ఏర్పాటుచేసిన ఐటీడీఏ వారిని అభినందించారు. సర్పంచ్ పాయం భద్రమ్మ మాట్లాడుతూ వైద్యశిబిరంలో స్కానింగ్ యంత్రాన్ని ఏర్పాటుచేయడం గిరిజనుల పాలిట వరమన్నారు.ఈ శిబిరంలో 84మంది గర్భిణీలను పరీక్షించి స్కానింగ్ చేసినట్లు,24మంది చిన్నారులను,435మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు మండల వైద్యాధికారి మణికంఠరెడ్డి తెలిపారు.శిబిరంలో స్త్రీ వైద్యనిపుణులు అర్షు, సాధారణ వైద్యనిపుణులు పుష్ప,చెవి,ముక్కు,గొంతు వైద్యనిపుణులు నరేష్,పిల్లల వైద్య నిపుణులు హరిత,కంటి వైద్య నిపుణులు వినయ్‌కుమార్,ఐటీడీఏ సిబ్బంది పాయం శ్రీను,మడివి దుర్గయ్య,మండల వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్గత సింగరేణి ఉద్యోగులకు పదోన్నతి పరీక్షలు

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్11:

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకే ఓసీ–2 బేస్ వర్క్ షాపు నందు మంగళవారం కొత్తగూడెం రీజియన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న అంతర్గత సింగరేణి ఉద్యోగులులై ఫిట్టర్ ట్రైనీ పదోన్నతి పోస్టులకు పరీక్షలు నిర్వహించారు. ఈ పదోన్నతి పరీక్షలకు 5గురు అభ్యర్థులు హాజరైనట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ తెలిపారు. మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం లలిత్‌కుమార్ పర్యవేక్షణలో కొత్తగూడెం రీజియన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న వారికి కంపెనీ నిబంధనల ప్రకారం పారదర్శకంగా పరీక్షలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ పరీక్షలకు హాజరైన ప్రతిభ పాతవాల ద్వారా 5గురు అభ్యర్థుల(ఈపీ ఫిట్టర్)ను ఎంపిక చేసి ఫలితాలను నోటీసు బోర్డు ద్వారా తెలిపినట్లు ఆయన తెలిపారు. ఎస్ఈ ఈఅండ్ఎం డి.రాజశేఖర్, సీనియర్ అసిస్టెంట్ పి.రాజు పాల్గొన్నారు.



## పోడుభూముల సర్వేలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

అశ్వాపురం,అక్టోబర్11,ప్రభాతవార్త.



గత 30సంవత్సరాలుగా సాగుచేసు కుంటున్న 207కంపార్ట్ మెంట్‌లోని భూమిని మంగళవారం ఫారెస్ట్ అధికారులు సర్వే చేపట్టగా, సర్వేలో జెడ్‌పీటీసీ సూదిరెడ్డి సులక్షణ, మల్లెలమడుగు సర్పంచ్ కోడి కృష్ణవేణి పాల్గొని రికార్డులను పరిశీలించారు. సర్వేలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్,ఎఫ్ఆర్‌సీ కమిటి ఛైర్మన్ గుంపెన శ్రీను,పార్టీ మండల నాయకులు సూదిరెడ్డి గోపాలకృష్ణారెడ్డి,కుంజా భాస్కర్,ప్రభుత్వ సర్వేయర్ రాజు,మల్లెలమడుగు పంచాయితీ కార్యదర్శి బిందు,పోడురైతులు పాయం భద్రయ్య,గుండి వెంకటమ్మ,పాయం సమ్మయ్య,కామయ్య పాల్గొన్నారు.

## 3వ విడత ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

### మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపల్ బి.ప్రభాకర్

మణుగూరు, ప్రభాతవార్త, ఆక్టోబర్11:

తెలంగాణ రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐల్లో 3వ విడత ప్రవేశాల కోసం ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కన్వీనర్, మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపల్ బి.ప్రభాకర్ తెలిపారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐలలో 2022 ఆర్థిక సంవత్సరంలోని 3వ విడత ప్రవేశాల కోసం ఈ నెల 13 నుంచి 17 వరకు ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. మణుగూరు ప్రభుత్వ ఐటీఐలో 5 ట్రేడ్స్ ఉన్నాయని ఫిట్టర్, ఎలక్ట్రీషన్, డ్రాఫ్ట్స్ మెన్ సివిల్, డీజిల్ మెకానిక్, కంప్యూటర్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్స్ (కోపా) కోర్సుల్లో మిగిలిన సీట్ల కోసం ప్రవేశాలు జరుగుతున్నాయని పదవ తరగతి పాస్ అయిన వారు ధరఖాస్తులు చేసుకోవాలని కోరారు. కనిష్ట వయో పరిమితి 1 ఆగస్టు 2022 నాటికి 14 సంవత్సరాలు నిండి ఉండాలన్నారు. గరిష్ట వయో పరిమితికి ఎటువంటి



నిబంధనలు లేవన్నారు. అర్హత, ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ నెల 13 నుంచి 17 తేదీలోగా ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. తమ ఒరిజినల్ ధృవపత్రాలు ఆన్‌లైన్‌లో స్కాన్ చేసి అప్‌లోడ్ చేసుకోవాలన్నారు. రాష్ట్రంలోని అన్ని ఐటీఐలకు కేవలం ఒక్క ధరఖాస్తు మాత్రమే చేసుకోవాలన్నారు. మీకు ఇచ్చిన ఆప్షన్స్‌లో ఎన్ని ఐటీఐలకు ఎన్ని కోర్సులకైనా ఆప్షన్ ద్వారా సీట్ తప్పకుండా పొందే అవకాశం ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు ఆన్‌లైన్‌లోని వెబ్‌సైట్‌లో ధరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.

# జనాభా గణనలో బీసీల అంశాన్ని చేర్చాలని కోటి ఉత్తరాల ఉద్యమం



**ఇల్లందురూరల్,ప్రభాతవార్త:** జరాభా గణనలోలో బీసీల అంశాన్ని చేర్చాలని దేశవ్యాప్తంగ కోటి ఉత్తరాల ఉద్యమాన్ని చేపడుతున్నట్లు సామాజికివేత్త పరికిపండ్ల ఆశోక్ అన్నారు. మంగళవారం ముకుందాపురంలో బండారు వెంకన్న అధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75ఏళ్లు ముగిసినప్పటికి దేశంలో బీసీల అభివృద్ధి శూన్యమన్నారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి నేటి వరకు దేశంలో బీసీలు ఎంత మంది ఉన్నారనే లెక్క తేలలేదనా న్నరు. ఇదే జరిగితే బీసీలు అధికారంలోకి వస్తారనే భయంతో జనగణనలో బీసీలను చేర్చకుండ గత 90 ఏళ్ళుగా దాట వేస్తు వస్తున్నరన్నారు. అప్పటి నుంచి చూస్తే ప్రస్తుతం దేశంలో బీసీల సంఖ్య దేశ జనాభాలో దాదాపు 60శాతం మేర ఉంటుందన్నారు. ఇంత జనాభా ఉన్నప్పటికి అన్ని రంగాల్లో బీసీలు వెనకబడే ఉన్నారన్నారు. దీన్ని మనలో ఉన్న ఐనైక్యతను నేటి పాలకులు సొమ్ము చేసకుంటున్నరన్నారు. మన జనాభా ఎంత ఉందో తేలితేనే రాజ్యాంగపరంగ మనకు రావాల్సిన హక్కులు సంక్రమిస్తాయాన్నరు. దీని దృష్ట్యా బీసీలు అందరు మన బీసీల జనగనన చేయాలని కేంద్రం పై ఒత్తడి తెచ్చేందుకు తమ వంతు బాధ్యతగ తాము చేసే కోటి ఉత్తరాల ఉద్యమానికి మద్దతు పలకాలన్నారు. బీల జనన చేసే రాజకీయకంగ, ఉద్యోగపరంగ, అభివృద్ధి పరంగ అయా ప్రభూత్వాలు బడ్జెట్ కేటాయించాల్సి వస్తుందన్నారు. బీసీ పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర సభ్యులు యాదగిరి, రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షుడు హనుమంతు, శ్రీనివాసరావు, మల్లేష్, రాజురావు, సాయిబాబా, లింగయ్య, ఆఖిల్, బండారి శ్రీనువాస్‌రావు, గుగుళ్ళి సత్యం, నాగేశ్వరరావు, శ్రీను, రాజేశ్వరరావు, లక్ష్మినారయణ, యాకయ్య, ఐలయ్య పాల్గొన్నారు.

# లారీ యజమానుల సమస్యల్ని మంత్రి కేటీఆర్‌కు వివరించిన రవి



**ఇల్లెందు, ప్రభాతవార్త :** లారీ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యల్ని రాష్ట్ర మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు దృష్టికి తీసుకెళ్లినట్లు రాష్ట్ర లారీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు యలమద్ది రవి తెలిపారు. హైదరాబాద్‌లో మంగళవారం ఆయన మంత్రి కేటీఆర్‌ను కలిసి లారీ యజమానులు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలు సింగిల్ పర్మిట్, గ్రీన్ ట్యాక్స్ గురించి మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు. మంత్రి సానుకూలంగా స్పందించి లారీ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. రాష్ట్ర ఖజానా మీద భారం పడుతున్నప్పటికీ సింగిల్ లారీ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి పూర్తిగా అర్థం చేసుకున్న మంత్రి వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. మంత్రి కేటీఆర్‌కు లారీ అసోసియేషన్, లారీ యజమానుల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.




## అబార్షన్లను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు



**టేకులపల్లి, ప్రభాతవార్త:** చట్ట విరుద్ధమైన అబార్షన్లను ఎవరు ప్రోత్సహించినా కఠిన చర్యలు తప్పవని సులానగర్ ప్రాథమిక వైద్యాధికారి విరుగు నరేష్ తెలిపారు. మంగళవారం ఆశా కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో ఆడపిల్లలపై వివక్షత పెరుగుతూనే ఉందని జనాభా నిష్పత్తిలో ఆడపిల్లల సంఖ్య తగ్గుతూ ఉందని అన్ని రకాల ఆబార్షన్లపై గ్రామ స్థాయిలో ఆశా కార్యకర్తలు పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయాలని కోరారు. తల్లి బిడ్డకు ప్రమాదం అని నిర్ధారణ జరిగితే తప్ప ఎట్టి పరిస్థితుల్లో గర్భ స్రావాలను ప్రోత్సహించవద్దని అన్నారు. ఎవరైనా చట్టానికి వ్యతిరేకంగా గర్భస్రావాలను చేసినట్లయితే భారతీయ శిక్షస్మృతి ప్రకారం తీవ్రమైన చర్యలు తీసుకోబడుతుందన్నారు. ఆనంతరం సీజనల్ వ్యాధులపై, ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి ఫయాజ్ మోహినుద్దీన్, కమ్యూనిటి హెల్త్ ఆఫిసర్ సీతమ్మ, ఇల్లందు సబ్ యూనిట్ అధికారి హరికృష్ణ, క్షయ వ్యాధి సూపర్‌వైజర్లు శంకర్, సర్వన్, సూపర్‌వైజర్లు నాగుబండి వెంకటేశ్వర్లు, వీసం శకుంతల, గుజ్జ విజయ, ల్యాబ్ టెక్నిషియన్ సాజిదా బేగం, వైద్యసిబ్బంది ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ బాలికల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**ఇల్లెందు, ప్రభాతవార్త :** అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ మంగళవారం శుభాకాంక్షలు తెలిపారు. కంటికి రూపం.. ఇంటికి దీపం.. మమతకు అపురూపం.. నిండు గుండెకు ఆడపిల్లే మణిదీపం అంటూ ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా తన కూతురుతో కలిసి బాలికలకు శుభాకాంక్షలు తెలిపారు.

## జనాభా గణన సెన్సెస్‌లో బీసీల అంశాన్ని చేర్చాలి




**ఇల్లెందు, ప్రభాతవార్త :** బీసీల సంఖ్య ఎంత ఉందో జనాభా గణన సెన్సెస్‌లో తేలితేనే మన వాటా రాజ్యాంగ పరంగా మనకు రావాల్సిన హక్కులు సంక్రమిస్తాయని ప్రముఖ సామాజికవేత డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. మంగళవారం ఇల్లెందులో ఆయన విలేకరులతో మట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం మేము ఎంతో మాకు అంత అన్నది వర్తిస్తుందని తెలిపారు. దేశంలో బీసీల జనాభా ఎంత, కులాల వారిగా లెక్కల ద్వారానే వీలవుతుందని, బీసీ కులగణనకై తాము కోటి ఉత్తరాల ఉద్యమానికి రూపకల్పన చేస్తున్నట్లు వెల్లడించారు. దీనిపై నియోజకవర్గంలోని అన్ని మండలాలతో పాటు, కొన్ని ముఖ్యమైన గ్రామాల్లో ప్రజల్ని చైతన్య పరుస్తున్నట్లు తెలిపారు.

## సర్పంచ్ లూసీ ఆధ్వర్యంలో డ్రైడే నిర్వహణ

**కామేపల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** ముచ్చర్ల గ్రామ పంచాయితీలో సర్పంచ్ జాయి లూసీ ఆధ్వర్యంలో మంగళవారం డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పైప్‌లైన్ మరమ్మత్తులు నిర్వహించారు. నిరూపయోగ పాత టైర్లలలో నిల్వఉన్న నీటిని తొలగించారు. గ్రామంలో ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి బి.రవికుమార్, గ్రామ పంచాయితీ సిబ్బంది అనంతరాములు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ములాయం సింగ్‌యాదవ్ మృతికి సంతాపం

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:** ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ములాయం సింగ్‌యాదవ్ మృతికి అఖిల భారత యాదవ మహాసభ ఇల్లెందు మండల అధ్యక్షులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు పుట్టా ఉపేందర్ యాదవ్ సంతాపం వ్యక్తం చేశారు. సుదీర్ఘ రాజకీయ అనుభవంతో ప్రజా సేవకే అంకితమైన ములాయం సింగ్‌యాదవ్ మృతితో దేశం ఓ గొప్ప రాజకీయ వేత్తను కోల్పోయిందని అన్నారు. తొమ్మిది సార్లు ఎమ్మెల్యేగా, మూడు సార్లు ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా, 7 సార్లు ఎంపీగా రాష్ట్ర ప్రజలతో పాటు దేశ ప్రజలకు ఆయన కేంద్ర మంత్రిగాదేశ ప్రజలకు చేసిన సేవలు మరువలేనివన్నారు. ములాయం సింగ్‌యాదవ్ మృతికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్త పరుస్తున్నట్లు పేర్కొన్నారు.

## వాలీబాల్ పోటీల్లో గనుల జట్టు విజయం



**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఇల్లెందు ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక రన్స్ అండ్ గోల్స్ స్టేడియం నందు నిర్వహించినటువంటి ఏరియా స్థాయి వాలీబాల్ పోటీలను గౌరవ కార్యదర్శి సీనియర్ పర్సనల్ ఆఫీసర్ గుర్రం శ్రీహరి మంగళవారం ప్రారంభించారు. సింగరేని సంస్థ ఉద్యోగులకు ఇస్తున్నటువంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి క్రీడాకారుడు క్రీడా నైపుణ్యం పెంపొందించుకోవాలన్నారు. క్రీడలు శారీరక దారుడ్యంతో పాటు మానసిక ఉల్లాసానికి ఉపయోగపడతాయన్నారు. గనులు, విభాగాల జట్ల మధ్య జరిగిన పోటీల్లో గనుల జట్టు విజయం సాధించింది. కార్యక్రమంలో ఏరియా క్రీడా సమన్వయకర్త డిల్లీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతుకు హక్కు పత్రాలను అందించాలి

**కామేపల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రతి రైతుకు హక్కు పత్రాలను అందించాలనిరైతుసంఘం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ డిమాండ్ చేశారు. ఊట్కూరు గ్రామంలో నిర్వహించిన పోడు భూముల సర్వేలో ఆయన పాల్గొని సర్వేను నిష్పక్షపాతంగా నిర్వహించి పోడు భూములు సాగు చేస్తున్న ప్రతిరైతుకు హక్కు పత్రాలను అందించాలని కోరారు. ఏళ్ళ తరబడి పోడు భూములు సాగు చేస్తున్న రైతులకు హక్కు పత్రాలు అందించాలని పంచాయతీ కార్యదర్శి రవి, ఫారెస్టు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జి.బుచ్చి రాములు, భాస్కర్, భూక్యా రమణ, దరావత్ లక్ష్మణ్, కల్లీ వెంకటేశ్వర్లు, బొర్ర పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## సర్వేలో పంచాయతీ కార్మికులను మినహాయించాలి



**టేకులపల్లి, ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా ఆటవీ భూముల సర్వే చేస్తున్న సర్వేలో గ్రామ పంచాయతీ కార్మికులను మినహాయించాలని ఆ సంఘం సీఐటీయు జిల్లా ఉపాధ్యాక్షులు మాలోత్ సతీష్‌నాయక్ సంబంధిత అధికారులకు మంగళవారం విజ్ఞప్తి చేశారు. ఎవరి విధులు వారే సక్రమంగా చేసుకోవాలని, గ్రామ పంచాయతీ సిబ్బంది పైన భారం మోపరాదని ఆ విధంగా చేస్తే గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపిస్తుందని, మేము చేయము అంటే వారిని భయపెట్టి విధుల నుండి తొలగిస్తామని తెలపడం బాధాకరమని అన్నారు. పై స్థాయి అధికారులు స్పందించి ఈ సర్వే నుండి కారోబార్‌లను మల్టీ పర్పస్ వర్కర్స్‌ను మినహాయించాలని కోరారు.

## జాతీయ మహాసభలను జయప్రదం చేయండి




**టేకులపల్లి, ప్రభాతవార్త:** ఈ నెల 14 నుండి 18 వరకు విజయవాడలో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ 24వ సీపీఐ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కౌన్సిల్ సభ్యులు గుగులోత్ రాంచందర్‌నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలు గడప గడప నుంచి పార్టీ కార్యకర్తలు మహాసభలకు లక్షలాది మందితో మహా ప్రదర్శన బహిరంగ సభకు వేలాధిగా తరలిరావాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఎన్నికల హామీల అమలుకై దేశ సమైక్యత సమగ్ర అభివృద్ధికై సమర శంఖారావం పూరించడానికి సిద్దం కావాలన్నారు. ఈ సమావేశంలో భాస్కర్, గుగులోత్ శ్రీను, వాసం భద్రయ్య, అయితా శ్రీరాములు, బానోత్ వీరన్న, తేజావత్ మధు, ఇస్లావత్ రవీందర్, తేజావత్ లక్ష్మణ్, వి. సతీష్, వీరభద్రం పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన నూతన పామాయిల్ రైతు సంఘ నాయకులు



*దమ్మపేట, అక్టోబర్ 11 ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్ర పామాయిల్ రైతు సంఘ నూతన కమిటీ సభ్యులు మంగళవారం అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావును మర్యాదపూర్వకంగా కలిశారు. మండల పరిధిలోని ఎమ్మెల్యే స్వగ్రామమైన తాటిసుబ్బన్నగూడెంలో నూతన అధ్యక్షులు ఆలపాటి ప్రసాద్, సెక్రటరీ కోటగిరి సీతారామస్వామి, డైరెక్టర్‌లు దారా యుగంధర్, చీమకుర్తి వెంకటేశ్వరావు, కాసాని చంద్రమోహన్, కొయ్యల అచ్యుతరావులు కలుసుకొని మెచ్చాను ఘనంగా సత్కరించారు. ఈ క్రమంలో మెచ్చా నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రమంలో సెప్టెంబర్ 30న అప్పారావుపేట, అశ్వారావుపేట పామాయిల్ కర్మాగారాల్లో పామాయిల్ గెలలు దిగుమతి చేసిన రైతులకు తగ్గిన ధర కాకుండా ముందున్న రేటు ప్రకారం గెలలకు ధర కల్పించాలని రైతు సంఘం తరపున ఆయిల్‌ఫెడ్ రాష్ట్ర చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డిని కోరారు. ఈ మేరకు ఆయన సానుకూలంగా స్పందించి బోర్డ్‌లో పెట్టి తప్పకుండా ధర ఇచ్చే విధంగా చూస్తానని తెలిపారు. పాత ధర ప్రకారమే రైతులకు ధర ఇవ్వనున్నట్లు ఆయన రైతులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, దొడ్డాకుల రాజేశ్వరావు, చిన్నంశెట్టి యుగంధర్, అబ్దుల్‌జిన్నా, బొలికొండ ప్రభాకర్, బొజ్జ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నడిరోడ్డు పై మృత్యుగోయి- తృటిలో తప్పిన పెనుప్రమాదం

*దమ్మపేట రూరల్, ప్రభాతవార్త :*
దమ్మపేట టు పాల్వంచ రహదారిపై స్థానిక జయలక్ష్మి థియేటర్ వద్ద డబుల్ రోడ్‌పై పంచాయితీ అధికారులు తీసిన గోయి మృత్యుగోయి గా మారింది. గత నాలుగు రోజుల క్రితం ఓ ద్విచక్రవాహనదారుడు యధావిదిగా





రోడ్డుమార్గం పై వస్తుండగా దగ్గరకు వచ్చేంతవరకు లోతుగా ఉన్న గోయి కనిపించలేదు. ఒక్కసారిగా వాహనం అధుపుతప్పడంతో ప్రయాణీకుడు ఆసుపత్రి పాలయ్యాడు. అదే విదంగా మంగళవారం రాత్రి ఓ కారులో ప్రయాణిస్తున్న కుటుంబ సభ్యులకు దగ్గరగా వచ్చేంతవరకు గోయి కనిపించక పోవడంతో కారు ను అతి చాకచక్యంగా ప్రక్కకు మళ్ళించడంతో కుటుంబసభ్యులు పెను ప్రమాదం నుండి తప్పించుకొని ఊపిరి పీల్చుకున్నారు. డబుల్ రోడ్‌పై పంచాయితీ ట్రాక్టర్‌ను రోడ్‌నకు అడ్డంగా ఉంచి ఎటువంటి సూచికబోర్డులు లేకుండా నడిరోడ్డుపై లోతైన గొయ్యిని తీసి దానిని సకాలంలో పూడ్చకుండా నిర్లక్ష్యంగా పంచాయితీ అధికారులు వ్యవహరిస్తున్న తీరు పలువురి బాధితులను వేదిస్తుంది. ఏదైనా పెను ప్రమాదం జరిగి ఉంటే దీనికి బాధ్యులు ఎవరని భాదితులు ప్రశ్నిస్తున్నారు. వెంటనే రోడ్‌పై తీసిన గోయిని పూడ్చాలని స్థానిక శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు ఆదేశించినా అధికారులు మాత్రం పట్టించుకోకుండా సదరు గొయ్యిని పూడ్చలేదని, అందువల్లనే ప్రమాదాలు సంభవిస్తున్నాయని స్థానికులు గగ్గోలు పెడుతున్నారు. హరితాహారం మొక్కలకు నీరుపోయాల్సి పంచాయితీ ట్రాక్టర్‌ను రోడ్‌కు అడ్డంగా ఉంచి ఎటువంటి సూచికబోర్డులు ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యంగా పంచాయితీ అధికారుల తీరు కళ్ళకు కట్టినట్లు కనిపిస్తున్నాగానీ స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రశ్నించకపోవడంపై ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

డబుల్‌రోడ్‌పై నీరు నిల్వ ఉంటుందని, దాని వలన రోడ్ గుంతలమయం అవుతున్నదని కొందరు స్థానికులు ఆలోచనా రహితంగా స్థానిక పంచాయితీ అధికారులకు సమాచారం ఇవ్వడంతో , ముందూ వెనక ఆలోచన చేయకుండా సంబందిత ప్రజా ప్రతినిధులను సంప్రదించకుండా ఒంటెద్దు పోకడతో పంచాయితీ అధికారులు అక్కడ రోడ్‌ను త్రవ్వి లోతైన గోయి తీశారు. అప్పటికి అక్కడ ఉన్న కొందరు స్థానికులు ఎందుకు త్రవ్వుతున్నారని ప్రశ్నించినా సదరు అధికారులు, సిబ్బంది మాత్రం సమాధానం ఇవ్వలేదని స్థానికులు వివరిస్తున్నారు.





డబుల్ రోడ్ లో నీటి నిల్వలుండి రోడ్ గుంతలు పడుతుంటే, దానికి కారణం పంచాయితీ పైపులైన్ల లీకేజిలు అయి ఉంటాయనే తొందరపాటు ఆలోచనతో రోడ్డును క్షణికావేశంలో హుటాహుటిన యంత్రాల సహాయంతో త్రవ్వించారు. తీరా అక్కడ పంచాయితీ పైపులైన్లు లేవని తెలిసి అధికారులు తెల్లబోయారు. సరే జరిగిందేదో జరిగిందనుకొని మరలా ఆ గొయ్యిని పూడ్చితే వ్యవహారం సర్దుమణిగి ఉండేదికధా అంటున్నారు స్థానికులు.

**పంచాయితీ ధనం వృధా** అవసరం లేని పనులను తీరుతెన్నూ లేకుండా ఆలోచన వచ్చిందే తడవుగా చేస్తే పంచాయితీ నిధులను వృధాగా ఖర్చుచేసినట్లే కదా అని స్థానికులు వాపోతున్నారు. ఈ విషయమై పంచాయితీ కార్యదర్శిని వివరణ కోరేందుకు యత్నించగా అందుబాటులో లేరు.

## బాలికలకు చట్టాలపై అవగాహన ఉండాలి



*అన్నపురెడ్డిపల్లి, అక్టోబరు 11, ప్రభాతవార్త*
బాలికలు, యువతులు అన్నిరంగాలలో అభివృద్ధి చెందాలని, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలనిసి.డి.పి.ఓ నిర్మలాజ్యోతి విద్యార్థులకు సూచించారు. ప్రపంచబాలికల దినోత్సవం సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో ఐ.సి.డి.యస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహనా కార్యక్రమంనిర్వహించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు, హక్కులు, లైంగిక వేధింపులు, భ్రూణహత్యలు,లింగ వివక్ష, బాలికల అక్రమ రవాణా తదితర అంశాలపై వివరిస్తూ అత్యవసర పరిస్థితులలో చైల్డ్‌లైన్ టోల్‌ఫ్రీనెం 1098 కి పిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అరుణ. పాఠశాలస్పెషల్ అధికారి కవిత, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## జాతీయ మహాసభలను విజయవంతం చేయండి



*కామేపల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త:*
సీపీఐ 24వ,జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యురాలు ఏపూరి లలితాదేవి,మండల పార్టీ కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.విజయవాడలో ఈ నెల 14 నుంచి 18వరకు నిర్వహిస్తున్న మహాసభలను, పురస్కరించుకొని నిర్వహిసునతన్న ప్రజా ప్రదర్శన ,బహిరంగ సభలో పార్టీ శ్రేణులు విరివిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మంగళవారం కామేపల్లి, ఊట్కూరు, తాళ్ళగూడెం గ్రామాల్లో ముమ్మరంగా ప్రచార నిర్వహించారు. వామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తుల ఐక్యతకై ఉద్యమించాలని కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో ప్రభాకర్, సత్యనారాయణ,ముక్తి నాగేశ్వరరావు, శ్రీనివాసరావు,మంగయ్య,కమ్మ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.




## పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్‌ల పంపిణీ



*అశ్వారావుపేట టౌన్, అక్టోబర్ 11 ప్రభాతవార్త:*
మండల పరిధిలోని నారంవారిగూడెం పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్‌ల పంపిణీ కార్యక్రమం జరిగింది. మంగళవారం ఆ పాఠశాల ఎస్‌ఎంసి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఎస్‌ఎంసి చైర్మన్ నాగమణి దేవి చేతుల మీదుగా విద్యార్థిని, విద్యార్థులకు ఏకరూప దుస్తులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను అందించేందుకు ఏకరూప దుస్తులు, మద్యాహ్నాభోజన పథకం, ఉచిత పాఠ్యపుస్తకాలతో పాటు మరెన్నో కార్యక్రమాలను అమలు చేస్తున్నారని విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో నమోదై తమ భావి బంగారు భవిష్యత్‌కు మంచి పునాది వేసుకోవాలని, దీంతో పాటు ప్రత్యేకంగా మన ఊరు మన బడి పథకం ద్వారా పాఠశాలను మరింత ఆకర్షణీయంగా, ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఎం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు అప్పారావు, శ్రీనివాస్‌రెడ్డి, హరినాద్‌బాబు, బుల్లెమ్మ, సుజాతలు పాల్గొన్నారు.

## అవకతవకలు లేకుండా పోడు పట్టాలు ఇవ్వాలి



*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 11 ప్రభాతవార్త:*
పోడు భూముల పట్టాల విషయంలో ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా ఆదివాసీ పోడు సాగుదారులకు పట్టాలు ఇవ్వాలని ప్రజాపంథా మండల కార్యదర్శి కంగాల కల్లయ్య డిమాండ్ చేశారు. మంగళవారం కంట్లం గ్రామంలో పోడు సాగుదారులకు అవగాహన కార్యక్రమం మాట్లాడుతూ ప్రభుత్వం అటవీహక్కుల చట్టాన్ని ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా చిత్తశుద్ధితో వ్యవహరించాలని, సర్వేకు వచ్చిన అధికారులు పోడు సాగుదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భూములను సర్వే చేయాలని, సర్వే చేసినట్లుగా ఆధారాలు ఇవ్వాలని కోరారు. ఇదే క్రమంలో పోడుసాగుదారులకు సర్వే ఎలా నిర్వహించుకోవాలో అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కంగాల భూలక్ష్మి, మడకం ముత్యాలరావు, వాసం బుచ్చిరాజు, మడకం పాపారావు, జోగారావు, లక్ష్మి, దుర్గమ్మ పాల్గొన్నారు.

## ఆలయాల హుండీ ఆదాయం లెక్కింపు

*అన్నపురెడ్డిపల్లి, అక్టోబరు 11, ప్రభాతవార్త*
మండల కేంద్రంలో ప్రసిద్ధి చెందిన దేవాలయాలైన శ్రీబాలాజీ వేంకటేశ్వరస్వామి వారి దేవాలయం,శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామివారి దేవాలయాలలోని హుండీలను మంగళవారం దేవాదాయశాఖ అధికారుల సమక్షంలో సిబ్బంది లెక్కించారు. ఈ సందర్భంగా దేవాదాయశాఖ కొత్తగూడెం డివిజన్ అధికారిభేల్‌సింగ్, ఆలయ మేనేజర్ పి.వి.రమణలు ఆదాయ వివరాలను వెల్లడించారు. శ్రీ బాలాజీ వెంకటేశ్వరస్వామివారి దేవస్థానంలో ది. 18.03.2022 నుండి ది. 11.10.2022 వరకు హుండీ ఆదాయం రూ.2,39,547 లని,శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జునస్వామివారి దేవాలయ హుండీ ఆదాయం ది. 04.03.2022 నుండి ది. 11.10.2022 వరకు రూ.66,773 ల ఆదాయం భక్తుల కానుకల ద్వారా సమకూరిందని తెలియజేశారు.ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో గ్రామస్తులు వనమా గాంధీ, దోసపాటి రాంబాబు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్ద చెరువుకు హద్దుల ఏర్పాటు

**-భారీ బందోబస్తు మధ్య సర్వే పనులు-మ్యాప్ ఆధారంగా హద్దుల ఏర్పాటు-పట్టాలిచ్చారు.. మా పరిస్థితి ఏంటి..? : రైతుల ఆవేదన**

*కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 11*

మండల కేంద్రమైన కారేపల్లి పెద్దచెరువు శిఖం భూమికి సంబందించి నెలకొన్న వివాద విషయమై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా సర్వే అధికారి వి రాములతో పాటు ఇరిగేషన్ శాఖకు సంబందించి డిఇ





వెంకట్‌నాయక్ ఆధ్వర్యంలో శిఖం భూమికి సరిహద్దులు ఏర్పాటుచేసారు. కారేపల్లి పెద్దచెరువుకు సంబందించి 432 సర్వే నెంబర్‌లో గల 182 ఎకరాల విషయమై గత కొంత కాలంగా మత్స్యకార సొసైటీ సభ్యులు,సమీప గ్రామస్తులకు మధ్య వివాదం కొనసాగుతుంది. ఈ క్రమంలో గత కొన్ని రోజులుగా చెరువు సమీపంలో మత్స్యకార సబ్యులు నిరసన తెలుపుతున్న విషయం విదితమే. దీనికి సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి...ఖమ్మం రూరల్ సబ్‌డివిజన్‌కు చెందిన ఎసిపి బస్వారెడ్డి పర్యవేక్షణలో నలుగురు ఎస్‌ఐలతో పాటు 70 మందికిపైగా సిబ్బంది బందోబస్తు మధ్య సర్వే నిర్వహించారు. కాగా వాంకుడోతు సురేష్ అనే రైతు తన పట్టాభూమిలో స్తంభాలు వేయవద్దని సిబ్బందిని అడ్డుకున్నారు. అతన్ని అక్కడనుండి పోలీసు సిబ్బంది పంపించివేసారు. కారేపల్లి పెద్ద చెరువుకు సంబందించి లోతట్టు భూమి 432 సర్వే నెంబర్‌లో 182 ఎకరాలు ఉండాలని మత్స్యకార సొసైటీ సభ్యులు,రైతులు తెలుపుతున్నారు. కాగా ఆ భూమిలో చాలా



మేరకు ఆక్రమణలకు గురైందని జిల్లా అదికారులకు వినతిపత్రం అందజేసారు. ఈ క్రమంలో జూన్ 12న నిరసన దీక్షా శిబిరం వద్దకు అడిషనల్ కలెక్టర్ స్నేహలత మొగిలి పరిస్థితిని సమీక్షించేందుకు రాగా ఆందోళనకారులకు అధికారులకు మధ్య వివాదం చెలరేగిన విషయం విదితమే. ప్రధానంగా క్రీడామైదానం స్థలం చెరువు శిఖంలో ఏర్పాటుచేయడంతో శిఖం భూమిపై వివాదం తారాస్థాయికి చేరుకుంది. కాగా జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్ ఆదేశాల మేరకు అప్పట్లో సర్వే ప్రారంభించినా కొన్ని కారణాలతో నిలిచిపోగా మరల కలెక్టర్ ఆదేశానుసారం సర్వే హద్దులను ఎట్టకేలకు నిర్ణయించి సరిహద్దు రాళ్లను ఏర్పాటుచేసారు. ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ అధికారి రవికుమార్, ఆర్‌ఐలు ,రెవిన్యూ సిబ్బంది, కారేపల్లి రూరల్ సిఐ ఆరీఫ్ ఆలీఖాన్, ఎస్‌ఐ కుశకుమార్, కామేపల్లి ఎస్‌ఐ



కిరణ్‌కుమార్, నేలకొండపల్లి ఎస్‌ఐ స్రవంతి, రఘునాధపాలెం ఎస్‌ఐ మాచినేని రవి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### సరిహద్దు ఏర్పాటు వద్ద ఉద్రిక్తత

శిఖం భూమికి సంబందించి సరిహద్దు ఏర్పాటుకు జిల్లా సర్వే అధికారులు, పోలీసు బందోబస్తు మధ్య నిర్వహించిన క్రమంలో కొంత ఉద్రిక్తత పరిస్తితి నెలకొంది. పలువురు రైతులు తమకు పట్టాలు ఇచ్చారని, రైతుబంధు, ప్రబుత్వ పథకాలను పొందుతున్నామని మా భూమిలో ఎలా సరిహద్దు రాళ్లు వేస్తారని అధికారులతో వాగ్వివాదానికి దిగారు. అయితే ప్రభుత్వ ఆదేశాను ప్రకారం నిబందనలకు అనుగుణంగానే చేస్తున్నామని వారికి సర్దిచెప్పి అక్కడ నుండి బయటకు పంపారు. ఖమ్మం ఆర్డీవో వచ్చి పరిశీలన చేసారు.

## పోడు భూముల సర్వే ప్రక్రియను తనిఖీ చేసిన జిల్లా అడిషనల్ కలెక్టర్

*కామేపల్లి, ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం రామకృష్ణాపురం పంచాయితీ పరిధిలోని శ్రీరామ్‌నగర్ తండాలో న్విహిస్తున్న పోడు భూముల సర్వే ప్రక్రియను జిల్లా అడిషనల్ కలెక్టర్ స్నేహాలత మొగిలి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సర్వేకు సంబంధించిన వివరాలను ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్, తహశీల్దార్ జి.కృష్ణ, ఎంపీవో జీవిఎస్‌లను అడిగి తెలుసుకున్నారు.కాలినడకన అటవీ ప్రాంతంలో క్షేత్రస్థాయిలో పర్యటించి పోడు భూముల సర్వే నిర్వహణను పర్యవేక్షించారు.పలు సలహాలు, సూచనలను సిబ్బందికి చేశారు.సర్వేను



వేగవంతంగా నిర్వహించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.అటవీశాఖాధికారుల కోలతలను జీపీఎఫ్‌లో ఏలా తీసుకుంటున్నారు...? గ్రామ పంచాయితీ కార్యదర్శులు ఆ వివరాలను ఏలా నమోదు చేస్తున్నారు...? వివరాల నమోదు సక్రమంగా ఉందా...? లేదా...? అనే విషయాన్ని కూడా



అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు హట్కర్ పార్వతి, పెండ్ర అనిల్‌కుమార్, సర్పంచులు జర్పుల రామారావు, అజ్మీర రాందాస్ నాయక్, ఆర్ఐ మౌనిక , ఫారెస్ట్ అదికారులు, సిబ్బంది, రైతులు హనుమ, కేవుళ్ళ, పీక్ల, ఎప్ఆర్సీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## టీఎస్‌ఎస్‌పీ వ్యవస్థ దేశ పోలీస్ వ్యవస్థకే వెన్నుముక : డీఐజీ





*సత్తుపల్లి,అక్టోబర్ 11,ప్రభావార్త:*

ట్రైనింగ్‌నందు విధి నిర్వహణలో మీరు చూపించే ధైర్య, సాహసాలు పోలీసు వ్యవస్థకే వన్నె తెచ్చాయని, టీఎస్‌ఎస్‌పీ వ్యవస్థ దేశ పోలీస్ వ్యవస్థకే వెన్నుముక వంటిదని తెలంగాణ రాష్ట్ర డీఐజీ ఎంఎస్ సిద్దిక్యుయి కొనియాడారు. మండల పరిధిలోని బి. గంగారం 15వ బెటాలియన్‌లో వార్షిక తనిఖీలలో భాగంగా మంగళవారం సిబ్బంది ప్రదర్శించిన కవాతును తెలంగాణ రాష్ట్ర డీఐజీ ఎంఎస్ సిద్దిక్యుయి పరిశీలించారు. బెటాలియన్ కమాడెంట్ సయ్యద్ పాషా, ఎ. అంజయ్యల ఆధ్వర్యంలో బెటాలి యన్ సిబ్బంది డీఐజీ కి గౌవర వందనం చేశారు. అనంతరం మాట్లాడుతూ టీఎస్‌ఎస్‌పీ వ్యవస్థ దేశ పోలీస్ వ్యవస్థకే వెన్నుముక వంటిదని అన్నారు. అనంతరం బెటాలియన్ అధికారులు మరియు సిబ్బందితో ధర్బర్ కార్యక్రమంలలోర పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఐజీ సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా బెటాలియన్ లో ట్రైనింగ్ సెంటర్‌ను కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సహాయ దళాధిపతులు ఎం. ఉదయ్ భాస్కర్‌రావు, ఆర్. నాగేశ్వరరరావు, ఎం. శ్రీనివాసరావు, ఆర్‌ఐలు పీఆర్‌ఓ పటాలపు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## ప్రభుత్వ న్యాయవాదిగా అనంత్‌నాగ్ నియామకం

*కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 11*



తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రభుత్వ న్యాయవాదిగా సింగరేణి మండలం గేటుకారేపల్లికి చెందిన పర్సా అనంత్‌నాగ్ నియమితులయ్యారు. దీనికి సంబందించి ఈనెల 10న తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. ప్రభుత్వ న్యాయవాదిగా ఆయన 3 సంవత్సరాలు పనిచేయనున్నారు. అనంత్‌నాగ్ నియామకం పట్ల గేటుకారేపల్లి గ్రామస్తులు స్నేహితులు హర్షం వ్యక్తం చేసి అబినందనలు తెలిపారు.

## మున్సిపాలిటీ సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు ఎమ్మెల్యే వినతి

*వైరా,అక్టోబర్11,ప్రభాతవార్త:*



వైరా మున్సిపాలిటీ సమస్యల మీద ఖమ్మం జిల్లా కలెక్టర్‌కు వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ మార్క్‌ఫెడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్‌తో కలిసి వినతిపత్రం అందజేశారు. వైరా రింగు రోడ్డు నుంచి రిజర్వాయర్ వరకు సెంటర్ లైటింగ్ డివైడర్‌తో రోడ్డు నిర్మాణం కొరకు డిఎంఎఫ్‌టి నిధులు మంజూరు చేయాలని, డంపింగ్‌యార్డ్ స్థలం కేటాయించినా చెత్త వాహనాలు వెళ్లే దానికి రహదారి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని, వైరా జూనియర్ కాలేజీలో కాంప్లెక్స్ కోసం అనుమతించాలని, వైరా మున్సిపాల్ కమీషనర్‌గా రెగ్యుల్ పోస్టింగ్ ఇవ్వాలని, వైరా ఇండోర్‌స్టేడియం ప్రక్రియ పూర్తయినందున పనులు ప్రారంభించాలని వినతిపత్రంలో కోరారు.

## నేడు మండలంలోని పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేత

*వైరారూరల్,అక్టోబర్11,ప్రభాతవార్త:*

వైరా మండలం గొల్లపూడి ఫీడర్ లైన్ మరమ్మత్తుల దృష్ట్యా బుధవారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని వైరా రూరల్ విద్యుత్‌శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. గొల్లపూడి, అష్ణగుర్తి, గొల్లెనపాడు గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని అన్నారు. కావున వినియోగదారులు సహకరించాలని కోరారు.

## మండల వికలాంగుల వేదిక అధ్యక్షులుగా సైదులు

*కామేపల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త:*



కామేపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన పెరుగు సైదులు తెలంగాణ వికలాంగుల వేదిక మండల అధ్యక్షులుగా మంగళవారం నియమితులయ్యారు. వికలాంగుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు సుతారి రమేష్ నియామక పత్రంను అందజేశారు.సంఘ అభివృద్దికి, సభ్యుల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని సైదులు స్పష్టం చేశారు.మండల అధ్యక్షులుగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు రమేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.కాగా సభ్యుల సమస్యల పరిష్కారానికి,మెరుగైన సదుపాయాల కల్పనకు రాజీ లేకుండా కృషి చేయడం జరుగుతుందన్నారు.లేని ఎడల ప్రభుత్వంపై పోరాటాలు నిర్వహించేందుకు వెనుకాడేది కూడా లేదని స్పష్టం చేశారు.కాగా మండల అధ్యక్షులుగా సైదుల నియామకం పట్ల మండల పరిధిలోని వికలాంగులు, గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు,రాజకీయ పక్షాల శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.

# గ్రామ దీపికలకు అవగాహన



*కల్లూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త*

తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ఫ్, డిఆర్‌డిఏ, కల్లూరు ఉషోదయ మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో స్త్రీ శక్తి భవనం నందు గ్రామ దీపికలు మంగళవారం సమావేశం నిర్వహించారు. తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ చేపడుతున్న ప్రభుత్వ సంక్షేమ చైతన్య, అభివృద్ధి కార్యక్రమాలను ఏపిఎం ఎం. వెంకట రామారావు వివరించారు. ఈ సమావేశంలో సెర్ఫ్ డిఎంజి ఎస్. జనార్ధన్, సంస్థాగత నిర్మాణం గురించి వివరించారు. ఏపిజివిబి ఖాన్‌ఖాన్‌పేట బ్యాంక్ లింకేజ్ గురించి బ్యాంక్ మేనేజర్ వివరించారు. అర్హత కలిగిన ప్రతి గ్రూప్‌కి బ్యాంక్ లింకేజి పొందాలని కోరారు. డిఎంజి. ఎస్. జనార్ధన్ గ్రామ దీపికలు చేయవల్సిన పనులు, గ్రామ సమాఖ్యలలో స్థాయిలో పాటించాల్సిన ఆర్థిక నియమాలు, ప్రవేశ రుసుము, సభ్యత్వం, పొదుపులు, ప్రత్యేక పొదుపులు, అప్పులు, చెల్లింపులు, సిఐ యాప్ నిర్వహణ, పుస్తక నిర్వహణ, బ్యాంక్ లావాదేవీలు, శాసనాత్మక ఆడిట్, ఆదాయ మార్గాలు తదితర అంశాలపై గ్రామదీపికలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపిజివిబి బ్యాంక్ మేనేజర్ కె. రవికుమార్, ఫీల్డ్ ఆఫీరస్ రోహిణి, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు పి. వెంకటేశ్వర్లు, చింత శ్యామలాదేవి, కె. వెంకయ్య, రాధా రుక్మిణి, వాడపల్లి వెంకట రావమ్మ, ఎస్తేరు, ఆనంద్‌కుమారి, ఉషోదయ మండల సమాఖ్య అకౌంటెంట్ అపర్ణ లక్ష్మి, గ్రామ దీపికలు పాల్గొన్నారు.

# విశ్వశాంతిలో ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం

*సత్తుపల్లి,అక్టోబర్ 11, ప్రభాతవార్త:*

అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని స్థానిక విశ్వశాంతి స్కూల్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా న్యాయ సేవా సంస్థ ఆదేశానుసారం సత్తుపల్లి మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థిణులకు బాలల హక్కుల పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా న్యాయ




వాదులు వంకదారు రామకృష్ణ, బార్ అసోసియేషన్ కార్యదర్శి బొర్రా వెంకట్రావు కటికల వెంకటేశ్వర్లు, విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావులు పాల్గొనిబాలికల సంరక్షణ , వారి హక్కులు, ఆవశ్యకతపై అవగాహణ కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలురతో సమానంగా బాలికలను చూడాలని, లింగ వివక్ష తగదని సూచించారు. బాలికలతో వెట్టి చాకిరికి పెట్టరాదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కంభంపాటి వెంకటేష్,, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మునుగోడులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సండ్ర

*సత్తుపల్లి, అక్టోబర్ 11, ప్రభాతవార్త:*

మునుగోడు ఉప ఎన్నికలలో టీఆర్‌ఎస్ అభ్యర్థి పూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చౌటుప్పల మండలాన్ని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకు ఎన్నికల ఇంచార్జి బాధ్యతలు అప్పగించడం జరిగింది. సీఎం కేసీఆర్ మరియు రాష్ట్ర టీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీశాఖ మంత్రి కె. రామారావు ఆదేశాల మేరకు సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మునుగోడు ఉప ఎన్నిక ప్రచారంలో తొలి రోజు మంగళవారం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రచారంలో పాల్గొన్నారు. చౌట్ ఉప్పల మండలంలోని పెద్ద కొండూరు, మసీదు గూడెం, చెరిల్ల గ్రామాలలో ఆయా ప్రాంతానికి చెందిన మాజీ సర్పంచ్ జేజి



రెడ్డి, జిల్లా గొల్లకురుముల అధ్యక్షులు గుండెబోయిన జంగయ్య, ఎక్స్ వైస్ ప్రెసిడెంట్ గుండెబోయిన లింగయ్య, ఆ పార్టీ నేతలు సంతోష్, బుచ్చిరెడ్డిలతో కలిసి పై గ్రామాలలో ఎమ్మెల్యే సండ్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల కోసం ప్రవేశ పెడుతున్న కళ్యాణ లక్ష్మీ, షాదీ ముభారక్, వృద్ధాప్య పింఛన్లు, ఒంటరి మహిళలకు పింఛన్లు, దళిత బంధు, రైతు బంధు, గిరిజన బంధు రైతు భీమా తదితర ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశంలోనే ఏ రాష్ట్రంలో లేనటువంటి పథకాలను తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఓటర్లకు వివరిస్తున్నారు. ప్రజల కోసం పనిచేసే ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తూ టీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కె. ప్రభాకర్‌రెడ్డి కారు గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఓటర్లను కోరుతున్నారు. ఆయన వెంట లంకాసాగర్ సర్పంచ్ మంద డపు అశోక్ కుమార్, సత్తుపల్లి టౌన్ అధ్యక్షులు ఎస్‌కె. రఫి, కేఎం బంజర గ్రామ కమిటీ అధ్యక్షులు తన్నీరు కృష్ణయ్యతో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రచారంలో పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలపై క్షేత్రస్థాయిలో అధికారులు, శాస్త్రవేత్తల పరిశీలన

*తల్లాడ, ప్రభాతవార్త, అక్టోబర్ 11*

గత రెండురోజుల నుండి నకిలీ విత్తనాలతో మిర్చి తోటకు నష్టం జరిగిందని ఆరోపిస్తూ పత్రికల్లో ప్రసార మాధ్యమాల్లో వార్తలు రాగా స్పందించిన కెవికె శాస్త్రవేత్త చైతన్య, తాహశీల్దార్ గంటా శ్రీలత, ఎవో ఎండి తాజుద్దీన్, ఉద్యానవన శాఖ అధికారి మీనాక్షిలు మంగళవారం పరిశీలించారు. తల్లాడ రెవిన్యూ పరిదిలోని కొడవటిమెట్టసమీపంలోని ప్రదానరోడ్డు వద్ద ఉన్న నర్సరి నుండి కొనుగోలుచేసి తోటలో వేసిన పొలాలను పరిశీలించారు. నర్సరీలో రైతులే విత్తనాలు ఇవ్వగా నర్సరీ మొక్కలు పెంచే బాధ్యతను నర్సరీ యజమాని తీసుకోగా మరికొంతమంది



రైతులు కూడా నారు కొనుగోలుచేసామని అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా నర్సరీకి సమీపంలో ఉన్న మిర్చి తోటలను కూడా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు అధికవర్షపాతం నమోదు వల్ల కూడా మిర్చి నారు దెబ్బతినే పరిస్_తి ఉందని శాస్త్రవేత్త రైతులతో మాట్లాడినట్లు తెలిసింది. కొందరు రైతుల పక్షాన



బిజెపి అధ్యక్షులు ఆపతి వెంకటరామారావు నాయకత్వం వహించి రైతులకు నా య్యం చేయాలని అదికారులకు విజ్ఞప్తి చేసారు. ఈ విషయంపై నివేదికను ఉన్నతాదికారులకు పంపటం ద్వారా హైదరాబాద్ నుండి మరో టీం రాను ంది. అప్పటివరకు వేచిచూడాల్సిందే. ఈ కార్య క్రమంలో ఎఇవో గురుమూర్తి పాల్గొన్నారు.




## సిపిఐ బహిరంగ సభను జయప్రదం చేయండి



*తల్లాడ, ప్రభాతవార్త, అక్టోబర్ 11*

సిపిఐపార్టీ మండల ముఖ్యుల సమావేశం మంగళవారం తల్లాడలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గసభ్యులు తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మతతత్వ మతోన్మాద శక్తుల నుండి కార్పోరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ దేశాన్ని అమ్ముకుంటున్న శక్తులకు వ్యతిరేకంగా పోరాడే ఎర్రజెండా శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని ఈనెల 14నండి 18వరకు విజయవాడలో జరిగే మహాసభలు జరుగుతాయని, 14న జరిగే బహిరంగసభకు లక్షలాదిగా కలసిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మద్దోజు శ్రవణకుమార్, జిల్లా రైతు సంఘ కార్యవర్గ సబ్యులు నల్లమోతు నరసింహారావు, మండల పార్టీ కార్యదర్శి ఒర్సు రమేష్, తమ్మారపు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ముస్లిం సేవా సమితి బియ్యం వితరణ




*తల్లాడ, ప్రభాతవార్త, అక్టోబర్ 11*

ముస్లిం సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం నిరుపేదలకు చేయూతను అందించారు. నారాయణపురం, మల్లారంలకు చెందిన నిరుపేద వృద్ధులకు బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేసారు. వీటిని అద్యక్షులు షేక్ కమల్, సెక్రటరీ షేక్ గాలీబ్, కోశాధికారి షేక్ మజార్, షేక సైదా, గౌరవాధ్యక్షులు షేక్ మస్తాన్ చేతుల మీదుగా అందించారు. ముస్లిం సేవా సమితి ద్వారా నిరుపేదలకు అభాగ్యులకు అండగా ఉంటామని తెలిపారు. రానున్న రోజుల్లో అనేక సేవా కార్య క్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో దస్తగిరి, జానీ, అన్వర్, మెహరాజ్, యాకూబ్, సలీం, నిజాం అక్మల్, భాషా, ఎండి పాషా, హైమద్, షేక్ జానీ, మున్నా పాల్గొన్నారు.

## విఆర్‌ఎలను అదుపులోకి తీసుకున్న పోలీసులు



*తల్లాడ, ప్రభాతవార్త, అక్టోబర్ 11*

తమ సమస్యల పరిష్కారం కోసం ఛలో హైదరాబాద్‌కు వెడుతున్న విఆర్‌ఎలను సోమవారం రాత్రి పోలీసులు మందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. సమస్యల పరిషా ్కరానికి సమ్మె ప్రారంభించి 80 రోజులు పూర్తికావస్తున్నా సమస్యను పరిష్కరించాల్సింది పోయి విదుల్లో చేరాక న్యాయం చేస్తామని హామీలిచ్చి పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ మంగళవారం ఛలో హైదరాబాద్‌కు వెళ్లకుండా పోలీసులు ముందుగానే డివిజన్‌ఉపాధ్యక్షులు మీర్జా జానీషరీఫ్, కోటా శ్రీను, గంధం నరసింహారావు, తలారిశ్రీను, షేక్ ఖాదర్, రహీంలను అదుపులోకి తీసుకున్నారు.

## *నవోదయ కాలనీలో ఉచిత శిబిరం -పేదలకు దుస్తులు, మందులు*

*స్తంభాద్రి అక్టోబర్ 11 ప్రభాతవార్త:*

వాసవి స్వచ్ఛంద సేవా సంస్థ, మాతృభూమి సేవా సొసైటీ సంయుక్తంగా నవోదయ కాలనీలోని ఉచిత వైద్య శిబిరంలో పేదలకు వైద్య శిబిరం నిర్వహించి మందులను పంపిణీ చేశారు. హేమలత పుట్టినరోజు సందర్భంగా వారి జ్ఞాపకార్థం ఎలిజిబెత్ రాణి పేదలకు దోమ తెరలను అందజేసి ఉచితంగా అన్నదానం నిర్వహించారు. వైఎస్‌ఆర్ నగర్ కాలనీ సమీపంలోని నవోదయ కాలనీలో నిర్వహించిన సేవా కార్యక్రమంలో పేదలకు మందులు కొనలేని పరిస్థితిలో ఉన్నటువంటి



వారిని గుర్తించి పంపిణీ చేశారు. కాలనీ పెద్దల సహకారం తీసుకొని సుమారు 150 మందికి పులిహోర పొట్లాలను కూడా అందించారు. ఇలాంటి శిబిరాలు నిర్వహించి పేదలకు అక్కున చేర్చుకుంటున్న వారిని మాతృభూమి సేవా సొసైటీ అధ్యక్షులు రామకృష్ణ, సెక్రటరీ తారకరామ్‌లను అభినందించారు. సహాయం అందించిన ఎలిజిబెత్ రాణికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుష్ప, జ్యోతిరెడ్డి, నవ్య, ఇందిరా, రమ, హేమవర్ధన్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# బచ్చోడు ఎస్సీ కాలనీలో భయంతో దళితుల జీవనం

## ప్రమాదం జరిగితే గాని స్పందించని విద్యుత్ అధికారులు

*తిరుమలాయపాలెం,అక్టోబర్ 11, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని బచ్చోడు గ్రామంలోని ఎస్సీ కాలనీ లోని 8వ వార్డులో దళితులు



భయంతో జీవనం కొనసాగిస్తున్నారు. 3 నెలల నుండి గ్రామాల్లో ఉన్న స్తంబాలు విరిగి విద్యుత్ వైర్లు కింద వేలాడుతుంటే ఎన్నిసార్లు చెప్పినా గ్రామ పంచాయితీ వారు విద్యుత్ అధికారులు



పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండల మాల మహానాడు అద్యక్షుడు గుజ్జ రామకృష్ణ ఆరోపిస్తున్నారు. 75సంవత్సరాల స్వాతంత్ర్య భారతంలో ఇంకా దళితులను అంటరాని వారిగా చూస్తూ గ్రామాల్లో నిర్లక్ష్యం వహిస్తున్నారు. దళితులు అంటే గ్రామ పంచాయితీ పాలక వర్గానికే కాకుండా విద్యుత్ అధికారులకు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తునా న్నరని అన్నారు. విద్యుత్ వైర్లు తెగి ప్రమాదం అంచున దళితులు జీవనం కొనసాగిస్తున్నారని, ప్రమాదం జరిగితే గాని అధికారులు స్పందించకపోవడం శోచనీయం. గ్రామ పంచాయితి పాలకవర్గం వారికి ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవట్లేదని ఆయన అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ పంచాయితీలకి నిధులు సమకూర్చిన వాటిలో





కనీసం 30శాతం దళిత కాలనీలకు ఖర్చు చేయాల్సి ఉంటుంది. వెంటనే విద్యుత్ అధికారులు ఆ సమస్యను పరిష్కరించకుంటే స్థానిక ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాత మధుకి జిల్లా కలెక్టర్ విపీ గౌతమ్‌కు ఫిర్యాదు చేస్తామని ఆయన అన్నారు.

---

## సొసైటీ కార్యాలయ నిర్మాణానికి రూ. 72లక్షలు మంజూరు



*ముదిగొండ,అక్టోబర్ 11, ప్రభాతవార్త :*

ముదిగొండ మండల కేంద్రంలోని నూతన సొసైటీ కార్యాలయం నిర్మాణానికి రూ. 72లక్షలు మంజూరైనట్లు సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండ స్వామి తెలిపారు. ఈ సందర్భంగా సొసైటీ కార్యాలయంలో డైరెక్టర్ల సమావేశం నిర్వహించి సొసైటీ కార్యాలయంలో డైరెక్టర్ల సమావేశం నిర్వహించి సొసైటీ కార్యాలయం నిర్మాణాన్ని సంఘం ఆద్వర్యంలో నిర్మాణం చేపట్టే విధంగా మల్లన్నపాలెంలో సొసైటీ నూతన గోడౌన్ నిర్మించాలని నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యేలా జిల్లా సహకార సంఘాన్ని కోరుతున్నట్లు సమావేశంలో తీర్మానించినట్లు సీఈవో వెంకటరత్నం తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.... సొసైటీ కార్యాలయం నిర్మాణానికి నిధులకు మంజూఉ చేయడం సంతోషకరమన్నారు. సొసైటీ కార్యాలయం నిర్మాణం జరిగితే రైతులకు మెరుగైన సేవలు అందుతాయన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ భట్టు పురుషోత్తం, డీసీసీబీ డైరెక్టర్ వేముల శ్రీనివాస్, సొసైటీ డైరెక్టర్‌లు సింగ్‌రాజయ్య, వనం ప్రదీప్, రాయల శ్రీనివాసరావు, దేవరపల్లి అనంతరెడ్డి, చింతల చుక్కమ్మ, ఏనుగుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిని పూర్తి నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలి



*కామేపల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త:*

క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించుటకు ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా క్షయ వ్యాధి నివారణాధికారి డాక్టర్ వరికూటి సుబ్బారావు కోరారు.కామేపల్లి ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంను మంగళవారం సందర్శించారు.టీబీ నోటిఫికేషన్ రిజిస్టర్లను పరిశీలించారు. .ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా 2025 నాటికి భారత దేశం నుండి క్షయ వ్యాధిని నిర్మూలించాలనే సదుద్దేశ్యంతో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా నిక్షయ్‌మిత్రగా నమోదు చేసుకుని క్షయ వ్యాధిగ్రస్తులను నిర్ధారణ చేసి గుర్తించుటలో చికిత్స అందించుటలో వారికి మంచి పౌష్టికాహారం అందించుట ద్వారా వ్యాధిని నయం చేసి ఆ వ్యాధి మరొకరికి సోకకుండా ఉండుటకు గాను ఎవ్వరికి వారు ప్రతిన బూని సహకరించాలని కోరారు. ప్రజాప్రతినిధులు, అధికారులు అందరూ కలిసి సమిష్టిగా టీబీ వ్యాధి పట్ల పూర్తి అవగాహన కలిగి క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు రచ్చశ్రావణ్‌కుమార్,డాక్టర్ స్రవంతి, పీహెచ్‌ఎన్ బి .కళావతి తదితరులు పాల్గొన్నారు.

## భద్రయ్య కుటుంబ సభ్యులను పరామర్శ



*తిరుమలాయపాలెం,అక్టోబర్ 11, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన పప్పుల భద్రయ్య కుటుంబ సభ్యులను మంగళవారం వివిధ సంఘాల నేతలు భద్రయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం ఆయన కుటుంబ సభ్యులైన సీనియర్ పాత్రికేయులు పప్పుల శ్రీను, సీపెం గ్రామ శాఖ కార్యదర్శి పప్పుల ఉపేందర్‌లని పరామర్శించి ఓదార్చారు. జరిగిన సంఘటన తెలుసుకొని వారికి మనోధైర్యం కల్పించారు. పుప్పుల భద్రయ్య కుటుంబ సభ్యులను ఓదార్చిన వారిలో మాల మహానాడు మండల అద్యక్షుడు గుజ్జ రామకృష్ణ, టీఆర్ఎస్ మండల నాయకులు బచ్చోడు గ్రామానికి చెందిన అనపర్తి కొండలు,పిండిప్రోలు గ్రామ శాఖ అద్యక్షుడు పరికపల్లి చంద్రశేఖర్, సోషల్ మీడియా ఉపాద్యక్షుడు దూదిమెట్ల శ్రీను, చామకూరి శరత్, నాతి సత్యనారాయణ, నాతి ఉపేందర్, జాల నాగేశ్వరరావు తదితరులు నివాళులర్పించారు.

## ఆశావర్కర్‌ల రాష్ట్ర మహసభలను జయప్రదం చేయాలి



*నేలకొండపల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త:*

ఈ నెల 17వ తేదీన హైదరాబాద్‌లో జరుగనున్న ఆశావర్కర్‌ల రాష్ట్ర మహసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకుడు పగిడికత్తులనాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. మంగళవారం నేలకొండపల్లి నందు జరిగిన ఆశా డే కార్యక్రమంలో పగిడికత్తుల నాగేశ్వరరావు పాల్గొని ప్రసంగించారు. కరోన సమయంలో ఆశా వర్కర్‌లు చేసిన సేవలను ప్రపంచ ఆరోగ్య సంస్ద ప్రశంసించడం అభినందనీయమని ఆయన అన్నారు. ప్రతి ఆశా కార్యకర్త క్షేత్ర స్దాయిలో కరోన భాదితులు, భాదిత కుటుంబాల కోసం అవిశ్రాంతంగా కృషి చేసారని వారి సేవలకు ప్రతి ఒక్కరు రుణపడి ఉంటారని ఆయన చెప్పారు. కనీస వేతన చట్టం ప్రకారం ప్రతి ఆశా వర్కర్‌కు రూ.21వేలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేసారు. ఆశా వర్కర్‌ల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని ఆయన చెప్పారు. పని భారాన్ని తగ్గించాలని, ఎనిమిది గంటల పని విధానంను కొనసాగించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కొండలరావు, ఆశా కార్యకర్తలు ప్రభావతి, జ్యోతి, నాగమణి, సుజాత, మరియమ్మ, సునీత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.




## పిడియస్‌యు ధర్నా, ప్రదర్శన




*నేలకొండపల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త:*

నేలకొండపలి ్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పిడిఎస్‌యు డివిజన్ కమిటి ఆ విద్యార్ధులు మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా ఆంధోళన నిర్వహించారు. కళాశాల నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు వారు ప్రదర్శన జరిపారు. ప్రభుత్వ కళాశాల చుట్టూ ఉన్న మురుగు నీరు తొలగించాలని, ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని, విద్యార్ధులకు ఉచితంగా బస్‌పాసులు ఇవ్వాలని, తాగునీటి సమస్యను పరిష్కరించాలని నినాధాలు చేసారు. అనంతరం తహసీల్దార్ దార ప్రసాదుకు వినతిపత్రం అందచేసారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్, జిల్లా సహాయ కార్యదర్శి ఉపేందర్, సంఘం నాయకులు ఆర్కే, రవికృష్ణ, భార్గవి పాల్గొన్నారు.

## 17న ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడి



*నేలకొండపల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త:*

దళితులను ధూషించిన ఎస్సై పై పోలీసు ఉన్నతాధికారులు ఎటువంటి చర్యలు చేపట్టకుండా అడ్డుకుంటున్న శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి వైఖరిని నిరసిస్తూ ఈ నెల 17వ తేదీన కూసుమంచి నందు ఎమ్మెస్పీ, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడి, ప్రదర్శన జరపనున్నట్లు ఎమ్మెస్పీ డివిజన్ ఇంఛార్జ్ వంగూరి ఆనందరావు వెల్లడించారు. మంగళవారం ఎమ్మెస్పీ, ఎమ్మార్పీఎస్ డివిజన్ కమిటి సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడి, ప్రదర్శనలో బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ పాలేరు డివిజన్ కోకన్వీనర్ పగిడికత్తుల వీదయ్య, ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు పొట్టపింజర బాలస్వామి, కొమ్ము రోషయ్య, పులిపాటి వెంకన్న, శ్రీకాంత్, మాదాసు వెంకన్న, రమేష్ పాల్గొన్నారు.

## వ్య.కా.సంఘం రాష్ట్ర మహసభలను విజయవంతం చేయండి

*నేలకొండపల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త:*

డిసెంబర్ 5,6,7 తేదీలలో ఖమ్మం నగరంలో జరుగనున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం 3వ రాష్ట్ర మహసభలను విజయ వంతం



చేయాలని సంఘం మండల కమిటి అధ్యక్షుడు కేవి రామిరెడ్డి పిలుపు నిచ్చారు. త జిల్లా మహసభలను విజయవంతం చేయాలని మంగళవారం కొంగర గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కొంగర గ్రామం సంఘం జండాను ఆవిష్కరించారు. మహసభల ప్రాధాన్యతను వివరిస్తూ గ్రామంలో ప్రచారం చేసారు. వ్యవసాయ కార్మికుల జీవన పరిస్దితులు మెరుగు పర్చేందుకు, రైతుల సమస్యల పరిష్కారానికి ఈ మహసభలలో చర్చించి ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తారని చెప్పారు. ఈ మహసభలలో కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్, మాజీ ఎంపి తమ్మినేని వీరభద్రం, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ హజరౌతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో గుడవర్తి నాగేశ్వరరావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, దుగ్గి వెంకటేశ్వర్లు, సిరికొండ ఉమామహేశ్వరి, మారుతి కొండలరావు, భూక్య కృష్ణ, నర్సింహరావు, ఎస్‌కే.మహిమూద్, మాగి నాగబాబు పాల్గొన్నారు.

# ప్రతినెలా 17 వరకు యాస్పిరేషన్ ఇండికేటర్లు అప్‌లోడ్ చేయాలి

**- వీడియో కాన్ఫరెన్స్‌లో నీతిఅయోగ్ మిషన్ డైరెక్టర్ రాకేష్‌రంజన్**



**కొత్తగూడెం, అక్టోబర్ 11 – ప్రభాతవార్త:**
ప్రతీ నెలా 17వ తేదీ వరకు యాస్పిరేషన్ ఇండికేటర్లు అప్‌లోడ్ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. మంగళవారం ఢిల్లీ నుంచి నీతి అయోగ్ మిషన్ డైరెక్టర్ రాకేష్‌రంజన్ ఇండికేట ర్లు అప్‌లోడ్ ప్రక్రియపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అనుదీప్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇండికేటర్లు అప్‌లోడ్ చేయడంలో వ్యత్యాసాలు రాకుండా ఆయా శాఖల జిల్లా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. వ్యత్యాసం వస్తే అందుకు బాధ్యులను ఆయా శాఖల జిల్లా అధికారులను చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. నీతి అయోగ్ ఇటీవల ఇండికేటర్లలో స్వల్పమార్పులు చేర్పులు చేసినందున ఇండికేటర్లు నమోదులో అవగాహన కలిగి ఉండాలని, గ్రామస్థాయిలో ఇండికేటర్లు నమోదు, మండల స్థాయిలో నమో దు తదుపరి జిల్లాస్థాయిలో నమోదు ప్రక్రియలో తేడాలు రాకుండా వాస్తవ నివేదికలు అప్‌లోడ్ చేయాలని చెప్పారు. ప్రతీ నెలా క్రమం తప్పక పోర్టల్‌లో 20వ తేదీ వరకు అప్‌లోడ్ చేయాల్సి ఉందని, అధికారులు ముందస్తుగా సిద్ధం చేసి 17వ తేదీలోగా కలెక్టరేట్‌లో అందజేయాలని ఆయన సూచిం చారు. క్వాలిటీ ఆఫ్ డేటా ఇవ్వా లని ఆయన పేర్కొన్నారు.

ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో విద్యాలత, సీపీవో శ్రీనివాసరావు, వ్యవసాయ అధికారి అభిమ న్యుడు, ఉద్యాన అధికారి మరియన్న, మార్కె టింగ్ అధికారి ఆలీం, సంక్షేమ అధికారి వరలక్ష్మి, పీఆర్ ఈఈ సుధాకర్, భూగర్భ జలశాఖ అధి .కారి బాలు, వైద్యాధి కారులు డాక్టర్ శ్రీనివాసరావు, సుజాత,నాగేంద్రప్రసాద్ పాల్గొన్నారు.



## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పురోగతిపై కలెక్టర్ తనిఖీ

**ఖమ్మం, అక్టోబర్ 11, ప్రభాతవార్త :**
మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని వైఎస్ఆర్ నగర్‌లో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణ పురోగతిని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మంగళవారం క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. పనులు ఆశించిన స్థాయిలో పురోగతిలేకపోవడంపై అధికారులను కారణం అడిగారు. ఇసుక కొరత కారణంగా పనులు జరగడం లేదని అధికారులు సమాధానం ఇచ్చారు. కలెక్టర్ వెంటనే రెవిన్యూ అధికారులకు ఫోన్ ద్వారా ఇసుక సరఫరా పై ఆదేశాలు జారీ చేశారు. పనులు వెంటనే చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన అన్నారు. సమస్యలు ఉంటే దృష్టికి తేవాలన్నారు. ఈ సందర్భంగా డీఆర్వో శిరీష, ఆర్ అండ్ బి , పీఆర్ ఇఇలు శ్యామ్‌ప్రసాద్, శ్రీనివాసరావు, డబుల్ బెడ్ రూమ్ డీఈటి కృష్ణారెడ్డి, ఖమ్మం అర్బన్ తహశీల్దార్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం, వీవీప్యాట్ గోదాం తనిఖీ

**కొత్తగూడెం, అక్టోబర్ 11 – ప్రభాతవార్త:**
కలెక్టరేట్‌లోని ఈవీఎం, వీవీప్యాట్ గోదాంను మంగళవారం పలు పార్టీల నాయకుల సమక్షంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రతీ మూడు నెలలకు ఒకసారి రాజకీయ నాయకుల సమక్షంలో ఈవీఎం, వీవీప్యాట్ గోదాం పరిశీలన నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. గోదాంలో ఉన్న అగ్నిమాపక నియంత్రికల సమయం ముగిసిపోవడంతో నూతనమైనవి ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. తనిఖీ నివేదికలను ఎన్నికల సంఘం కార్యాలయానికి పంపనున్నట్లు ఆయన వివరించారు. ఫైర్ ఎస్టింగ్విష్ ఏర్పాటు అనంతరం గోదాంకు రాజకీయ నాయకుల ప్రతినిధుల సేమక్షంలో సీల్ వేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో డీఆర్‌వో అశోక్ చక్రవర్తి, ఏవో గన్యా, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఎంప రాజు, సిబ్బంది నవీన్, కాంగ్రెస్ పార్టీ నుంచిగడ్డం రాజశేఖర్, బీజేపీ నుంచి లక్ష్మణ్ అగర్వాల్, బీఎస్పీ నుంచి మాలోత్ వీరు నాయక్, సీపీఐ నుంచి సలిగంటి శ్రీనివాస్, టీఆర్ఎస్ నుంచి ఐకి సత్యనారాయణ పాల్గొన్నారు.

## రైతులు పంట ఉత్పత్తులను శుభ్రపర్చి, ఎండబెట్టి విక్రయాలకు తీసుకురావాలి: కలెక్టర్

**కొత్తగూడెం, అక్టోబర్ 11 – ప్రభాతవార్త:**
రైతులు పంట ఉత్పత్తులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా శుభ్రపర్చి, ఎండబెట్టి విక్రయాలు నిర్వహణకు మార్కెట్ యార్డులకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ, మార్కెటింగ్ శాఖలు రూపొందించిన కనీస మద్దతు ధరలు, పత్తి నాణ్యతా ప్రమాణాలు పాటిద్దామనే గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పత్తి తేమ శాతం 8 నుంచి 12 శాతం లోపు ఉంటేనే సీసీఐ కొనుగోలు చేస్తుందని, రైతులు వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల సూచనలు, సలహాలతో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, పత్తి తేమ శాతం 8 కంటే ఎక్కువ ఉంటే ఒక



శాతానికి ధర తగ్గుతుందని ఆయన తెలిపారు. పత్తిలో తేమశాతం 6 నుంచి 7 వరకు ఉన్న ఎడల సీసీఐ బోనస్ చెల్లిస్తుందని, రైతుల సౌకర్యార్థం మార్కెట్ యార్డుల్లో వ్యవసాయ ఉత్పత్తులను శుభ్రపర్చడానికి ప్యాడీ క్లీనర్లు, తేమ కొలిచే యంత్రాలు, ఎలక్ట్రానిక్ కాంటాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ అధికారి ఆలీం, వ్యవసాయ అధికారి అభిమన్యుడు, ఉద్యాన అధికారి మరియన్న, సీపీవో శ్రీనివాసరావు, పీఆర్ ఈఈ సుధాకర్‌లు పాల్గొన్నారు.

## చర్చా వేదికకు ఆదివాసీ గిరిజనులు హాజరుకావాలి : ఐటీడీఏ పీఓ



**భద్రాచలం ప్రభాతవార్త:**
గిరిజన సంక్షేమ శాఖ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ భద్రాచలం వారి ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వ్యాపారాలు నిర్వహిస్తున్న, గిరిజన మహిళ వ్యాపారవేత్తలకు, పారిశ్రామికవేత్తలకు ఈనెల 13 నుండి 15 వరకు అనగా మూడు రోజులు పాటు వర్క్ షాప్(చర్చా వేదిక) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ ఒక తెలిపారు. ఇందులో భాగంగా ఉమ్మడి జిల్లాలోని గిరిజన మహిళా వ్యాపారవేత్తలకు, పారిశ్రామికవేత్తలకు వ్యాపారం లేదా పరిశ్రమ అభివృద్ధి చెందడానికి, ఆర్థిక లావాదేవీలు సక్రమంగా నిర్వహించుకొని అభివృద్ధి పథంలో పరిశ్రముల నడవడానికి, వ్యాపారం లేదా పరిశ్రమలను బలోపేతం చేయుటకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, చర్చా వేదికకు వచ్చిన గిరిజన మహిళలకు రవాణా ఖర్చులు, భోజన సదుపాయం కల్పించబడునని ఆయన అన్నారు. కావున ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన మహిళ వ్యాపారస్తులు, పారిశ్రామికవేత్తలు తమ యొక్క ధ్రువీకరణ పత్రాలతో ఈనెల 13వ తేదీన ఐటీడీఏ పక్కనున్న గిరిజన భవనం భద్రాచలం నందు ఉదయం తొమ్మిది గంటలకు హాజరు కావాలని ఆయన తెలిపారు.

# పరువుకోసం ప్రాణం తీసుకున్న యువకుడు

**- అప్పు తీర్చాలని ఒత్తిడి చేసిన బ్యాంకు అధికారులు**

**- అప్పుల ఒత్తిడితో మృతి చెందినట్లు సూసైడ్‌నోట్ రాసిన మృతుడు**

**- నా కొడుకు మృతికి బ్యాంకు అధికారులే కారణం అంటున్న తల్లి మారతమ్మ**

**- అప్పుల బాధతో మృతి చెందినట్లు పోలీసులకు ఫిర్యాదు చేసిన కుటుంబ సభ్యులు**

**- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

**చంద్రుగొండ, అక్టోబర్ 11 – ప్రభాతవార్త:**
పరువు కోసం ఓ యువకుడు ప్రాణం తీసుకున్న సంఘటన చంద్రుగొండ మండలం మద్దుకూరు గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... మద్దూకూరు గ్రామంలో శీలం రవి (28) ఉరేసుకొని సోమవారం రాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య శ్యామల, ఇద్దరు పిల్లలు ఉన్నారు., లారీ డ్రైవర్‌గా కొత్తగూడెం నుంచి సత్తుపల్లి వరకు బొగ్గు టిప్పర్ రవాణా చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ట్రైన్ నడవటంతో బొగ్గు టిప్పర్లన్నీ బంద్ అయ్యాయి. దీంతో నాలుగైదు నెలలుగా ఖాళీగా ఉంటున్నాడు. కుటుంబ పోషణ ఆర్థిక ఇబ్బందులతో భార్యాభర్తల మధ్య గొడవలు రావడం, భార్య శ్యామల రెండు నెలల క్రితమే పుట్టింటికి వెళ్లింది. అప్పటికే రవికి అప్పుల ఒత్తిడి పెరగడం మొదలైంది.



సోమవారం చంద్రుగొండ బ్యాంకులో ఎస్సీ కార్పోరేషన్ లోన్ తీసుకున్న మృతుడు రవి బ్యాంకులో అప్పు పెండింగ్ ఉండటంతో అధికారులు రవితో ఫోన్‌లో బ్యాంకు లోన్ కట్టాలని ఒత్తిడి చేసినట్లు సమాచారం. అంతటితో ఆగకుండా బ్యాంకు అధికారులు అత్యుత్సాహం చూపి ఏకంగా రవి ఇంటికి వెళ్లి డబ్బులు కట్టాలని బెదిరించినట్లు తల్లి మారతమ్మ తెలిపారు. ఏం చేస్తావో తెలియదు మరో ఐదు రోజుల్లో డబ్బులు కట్టకపోతే ఇంట్లో ఉన్న సామాన్లన్నీ తీసుకెళ్తామంటూ వాదించడంతో మృతుడు రవి తీవ్ర మనస్థాపానికి గురై తన ఇంట్లోకి వెళ్లి గదిలోనే ఉంటూ మూడు గంటల వరకు మదనపడుతూ ఇంట్లో భార్యపిల్లలు లేకపోవడం, ఇంటు చూస్తే బ్యాంకు అధికారులు పరువు తీస్తామంటూ ఒత్తిడి చేస్తున్నారు... దీంతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురైన రవి ఫ్యాన్‌కు ఉరేసుకొని బలవంత మరణం చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అప్పులు ఉన్న మాట వాస్తవమే అయినా అన్ని అప్పులు తీర్చుకుంటూ వచ్చాడు., బ్యాంకు అప్పు ఒక్కటే ఉంది.. వాళ్లు 15 తేదీ కల్లా కట్టకపోతే ఆ రోజు ఇంట్లో సామాన్లు తీసుకెళ్తాను అనడంతో అవమానంగా భావించి ఆత్మహత్య చేసుకున్నాడని బోరున విలపించారు.

**– నా కొడుకు మృతికి కారణం బ్యాంకు అధికారులే : మృతుడి తల్లి మారతమ్మ**



సోమవారం ఉదయం పది పదకొండు గంటల సమయంలో బ్యాంకు అధికారులు వచ్చి నా కొడుకు రవిని డబ్బులు కట్టాలని బ్యాంకు అధికారులు ఒత్తిడి చేశారు. నా కొడుకు కొంత సమయం కావాలని అడిగిన ససేమీరా నువ్వు ఏం చేస్తావో మాకు తెలియదు. డబ్బులు కట్టకపోతే ఇంట్లో నుంచి సామాన్లు తీసుకెళ్తామని బెదిరించారు. అయినా 15 తేదీ కల్లా కడతా అని చెప్పినా అవమానపరిచే విధంగా అధికారులు మాట్లాడటంతో అప్పుడు గదిలోకి వెళ్లిన నా కొడుకు రాత్రి అయ్యే సరికి శవమై కనిపించాడని తల్లి మారతమ్మ కన్నీటి పర్యంతమైంది.

**– నా భర్తను బ్యాంకు అధికారులే పొట్టనపెట్టుకున్నారు : భార్య శ్యామల**



మాకు చిన్న చిన్న అప్పులున్న మాట వాస్తవమే అయినా అన్ని తీర్చుకున్నాం. బొగ్గు టిప్పర్లు బంద్ కావడంతో ఇల్లు గడవటం కష్టంగా మారడంతో మా పిల్లలతో పుట్టింటికి వెళ్లి ఉంటున్న. సోమవారం బ్యాంకు అధికారులు వచ్చి నా భర్తను అవమానపరిచే విధంగా మాట్లాడి డబ్బులు కట్టాలని ఒత్తిడి చేయడంతో మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకునాడని శ్యామల బోరున విలపించింది.

**– బ్యాంకు అధికారులను వివరణ కోరగా...**
బ్యాంకు మేనేజర్ లేరు... కొత్తగూడెం పనిమీద వెళ్ళారు... వారిని అడగండి మాకే తెలియదు అంటూ బ్యాంకు సిబ్బంది సమాధానం ఇచ్చారు. మేనేజర్‌కు వివరణ కోరేందుకు ఫోన్ చేయగా నేను బ్యాంకుకు వస్తున్నా.ఆ.. తర్వాత మాట్లాడతా అంటూ ఫోన్ కట్ చేశారు.